
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఖమ్మం
KHAMMAM
శనివారం, 30 నవంబరు 2024


1,2 తేదీల్లో 'ప్రజాపాలన' విజయోత్సవాలు

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం కలెక్టరేట్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): డిసెంబరు 1,2న రెండురోజుల పాటు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో 'ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు' పేరుతో 1న ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట చౌరస్తా సమీపంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో, 2న మధిరలోని రెడ్డి ఫంక్షన్ హాలులో అంతడుపుల నాగరాజు సారథ్యంలో సాయంత్రం 6.00 గంటల నుంచి వివిధ కళా రూపాలు, కళా ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు.


కూసుమంచి ఎస్టీ బాలుర వసతి గృహంలో చలికి నేలపై పడుకున్న విద్యార్థులు

చన్నీటి స్నానాలు..

నేలపై పడకలు

ప్రభుత్వ హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల అవస్థలు

- తీవ్రమైన చలి.. ఇంకా అందని రగ్గులు
- పలుచోట్ల దుప్పట్లు, మంచాలు, గీజర్ల కొరత
- చలికి తట్టుకోలేక అనారోగ్యానికి గురవుతున్న విద్యార్థులు
- 'ఆంధ్రజ్యోతి' విజిట్‌లో కళ్లకు కట్టిన సమస్యలు


విద్యార్థుల సంఖ్య

ఖమ్మం జిల్లాలో 52 ఎస్సీ సంక్షేమ హాస్టళ్లలో 4,700 మంది విద్యార్థులున్నారు. 11బీసీ హాస్టళ్లలో 1,604 మంది, భద్రాచలం ఐటీడీఏ పరిధిలో గిరిజన సంక్షేమశాఖ పరిధిలో 50పైగా ఆశ్రమ పాఠశాలలు, 13 హాస్టళ్లలో కలిపి 16వేల మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 27 బీసీ హాస్టళ్లలో 2,100మంది, 31 ఎస్సీ హాస్టళ్లలో 2,511మంది, 10 మైనారిటీ హాస్టళ్లలో 2,019 మంది చదువుతున్నారు.

ఏ హాస్టల్ చూసినా..

బనిగండ్లపాడు ఎస్సీ హాస్టల్ భవనం 60సంవత్సరాల క్రితం నిర్మించింది కావడంతో శిధిలావస్థకు చేరింది. బోనకల్ మండలం జానకపురం హాస్టల్‌లో కిటికీలకు తలుపులు లేక చలి తీవ్రతకు గోనెసంచులు, దప్పట్లు అడ్డుకట్టుకొని కాలం వెళ్లదీస్తున్నారు. బోనకల్ ఎస్సీ బాలికల హాస్టల్‌లో వంటమనిషి లేక వంటకు ఇబ్బందులుపడుతున్నారు. ముదిగొండ బీసీ బాలుర హాస్టల్‌లో బెడ్‌లు లేక పిల్లలు నేలమీదనే పడుకుంటున్నారు. పక్కా భవనాలు లేక ముదిగొండ, వల్లభి హస్టళ్లు అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయి. వల్లభిలో వేడినీళ్ల సదుపాయం లేకపోవడంతో స్నానం చేసేందుకు చలికి పిల్లలు వణికిపోతున్నారు. పిల్లలు స్నానాలు చేసిన చోటే బట్టలు వారే ఉతుక్కోవడం కనిపించింది.

-ఆంధ్రజ్యోతి, మధిర


భద్రాచలం ఎస్టీ పీఎం బాలుర ఏ వసతి గృహంలో గది తలుపు ఊడిపోతున్న దృశ్యం

ఖమ్మం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): గజ గజ వణికిస్తున్న చలి... ఉదయం లేవాలంటే ఇబ్బంది.. రాత్రి పడుకోవాలంటే వణుకు... ఇదీ చలికాలంలో ప్రభుత్వ హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల అవస్థల తీరు. పేద విద్యార్థుల కోసం దుప్పట్లు, మంచాలు, రగ్గులు, స్వెట్టర్లు, కార్పెట్లు, పరుపులు ఇలా అన్ని వసతులు కల్పిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా.. అవి అరకొరగా మాత్రమే అందుతున్నాయి. దీంతో చలికాలంలో విద్యార్థుల చదువులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇళ్ల వద్ద ఉండే పిల్లల కోసం తల్లిదండ్రులు రాత్రివేళ చలిపెట్టకుండా పిల్లలకు ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటారు. కానీ హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు చలికాలంలో కష్టాలు, కన్నీళ్లు తప్పడంలేదు. ప్రస్తుతం వణికిస్తున్న చలిపులితో విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. 'ఆంధ్రజ్యోతి' ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నిర్వహించిన ఫీల్డ్ విజిట్‌లో అనేక హాస్టళ్లలో విద్యార్థుల అవస్థలు దర్శనమిచ్చాయి.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంక్షేమశాఖలు విద్యార్థుల కోసం చలికాలంలో అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఉమ్మడిజిల్లాలో కొన్ని హాస్టళ్లలో అధికారులు, వార్డెన్ల చొరవతో విద్యార్థులు చలికి గురికాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటుంటే... కొన్ని హాస్టళ్లలో మాత్రం అసౌకర్యాల మూలంగా చలి వ్యాపిస్తుండటం వల్ల విద్యార్థులు వణికిపోతున్నారు. అనారోగ్యానికి కూడా గురవుతున్నారు.

నేలపైనే పడకలు

విద్యార్థుల కోసం ప్రభుత్వం కొన్నిచోట్ల మాత్రమే మంచాలు పంపింది. అలాగే దుప్పట్ల కొరత ఉంది. కొన్నిచోట్ల గీజర్లు ఇచ్చారు. అవి పనిచేసే చోట స్నానాలకు వేడినీరు ఇస్తుండగా మరమ్మతులకు గురైన చోట చన్నీళ్లు తప్పడం లేదు. రగ్గులు మూడు నాలుగేళ్లకోసారి ఇస్తుండడంతో కొత్తగా చేరిన వారికి ఇవ్వకపోవడంతో వారు ఇబ్బందిపడుతున్నారు. కిటికీలు, తలుపులు మరమ్మతులు చేయకపోవడంతో గోనెసంచులను కిటీకలకు కట్టుకుని చలిరాకుండా కాపాడుకుంటున్నారు. అసలే చలికాలం.. విద్యార్థులు నేలపై పడుకోవడంతో చలికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

● మధిరలోని ఎస్సీ (మిగతా 4వ పేజీలో)

నీళ్లు కాగబెట్టి...

కల్లూరులో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యా సంస్థలలో 608 మంది విద్యార్థులున్నారు. ఇక్కడ వేడి నీటి సౌకర్యం లేదు. చల్లని నీటితో స్నానాలు చేస్తున్నారు. మరుగుదొడ్ల సౌకర్యం సక్రమంగా లేదు. గురుకుల నిబంధన ప్రకారం వారికి వేడి నీరు ప్రొవిజన్ లేదని తెలిసింది. బీసీ బాలుర వసతి గృహాల పరిస్థితి పరిశీలిస్తే ఇక్కడ 60మంది విద్యార్థులుండగా కాగబెట్టి స్నానాలకు వేడి నీళ్లు అందిస్తున్నారు. చిన్నకోరుకొండిలో 34మంది విద్యార్థులున్నారు. ఇక్కడ పిల్లలకు స్నానాలకు చన్నీళ్లు మాత్రమే అందుతున్నాయి.

-ఆంధ్రజ్యోతి, సత్తుపల్లి


కొత్తగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేయని సోలార్ హీటర్


ముదిగొండ బీసీ హాస్టల్లో బెడ్లు లేక కింద పడుకున్న విద్యార్థులు


కరకగూడెం మండలం చిరుమళ్ల ఆశ్రమ పాఠశాలలో నేలపై పడుకున్న విద్యార్థులు


కరకగూడెం హాస్టల్లో చన్నీటి స్నానాలు చేస్తున్న విద్యార్థులు

కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారు..

- కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తితో ప్రభుత్వంపై పోరాటం
- స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ము ప్రభుత్వానికి లేదు
- త్వరలో ప్రజాక్షేత్రంలోకి కేసీఆర్
- దీక్షా దివస్‌లో బీఆర్‌ఎస్ నేతలు


ఖమ్మం టౌన్, నవంబర్29 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కేసీఆర్ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుదామని దీక్షా దివస్ జిల్లా ఇంచార్జ్ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు.

2009, నవంబర్ 29న కేసీఆర్ తెలంగాణ సాధనకోసం చేపట్టిన నిరాహారదీక్షను గుర్తు చేసుకుంటూ శుక్రవారం ఖమ్మంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దీక్ష దివస్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత బైపాస్ రోడ్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి నివాళులర్పించిన నేతలు అనంతరం పెవిలియన్ గ్రౌండ్ సమీపంలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం కేసీఆర్‌ను ఉంచిన జిల్లాప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. తరువాత జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉద్యమానికి సంబంధించిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు.

ఈ సందర్భంగా జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో రవీందర్ రావు, పువ్వాడ, తాతా మధుసూదన్ తదితరులు మాట్లాడుతూ ఆమరణ నిరహార దీక్షకు పూనుకున్న కేసీఆర్‌ను ఖమ్మం తరలించటంతో తెలంగాణ ఉద్యమంలో ఖమ్మానికి చిర స్మరణీయమైన గుర్తింపు లభించిందన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ప్రజలు హామీలు అమలు కాక విసుగు చెందారని బీఆర్ఎస్‌ను ఓడించినందుకు బాధ పడుతున్నారని పేర్కొన్నారు. ఎన్నోవత్తిళ్లు, ఎదుర్కొన్న కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన తన ధ్యేయంగా పనిచేశారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయలేక కేసీఆర్ కుటుంబంపై కక్ష సాధింపు చర్యలు చేపట్టేందుకు సిద్ధమవ్వటం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ ఎప్పుడూ అక్రమ కేసులకు జైళ్లకు భయపడదన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ప్రజల్లోకి వెళితే హామీల గురించి నిలదీస్తారని భయం పట్టుకుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ఎన్నో త్యాగాలు చేశారని ఉన్నతపదవులు సైతం వదిలివేశారని గుర్తు చేశారు. కేసీఆర్ పడిన కష్టాలు ఉద్యమకారులకు తెలుసని టీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులతో రాజీనామాలు చేయించి తను సైతం కేంద్ర మంత్రి పదవి వదులుకున్నారని అన్నారు. రాష్ట్రంలో కేవలం నాలుగు జిల్లాల ప్రజలు మాత్రమే కాంగ్రెస్‌కు మెజార్టీ ఇచ్చారని వారిలో కూడా ప్రస్తుతం వ్యతిరేకత వచ్చిందన్నారు. కేసీఆర్‌ను, కేటీఆర్‌ను హరీష్ రావును జైలుకు పంపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డాంబికాలు పలుకుతున్నారని ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇటువంటి నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. దీక్షా దివస్ సభలో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య కందాల ఉపేందర్‌రెడ్డి, బాణోత్ చంద్రావతి, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, సీనియర్ నాయకులు గుండాల కృష్ణ, ఉద్యమ కారులు ఉప్పల వెంకట రమణ, బొమ్మెర రామ్మూర్తి తదితరులు ప్రసంగించారు ఈ కార్యక్రమంలో డీసీసీబీ సుడా మాజీ చైర్మన్లు, కూరాకుల నాగభూషణం, బచ్చు విజయ్‌కుమార్, బిచ్చాల తిరుమలరావు, ఏనుగుల రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఖమ్మంలో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు



నేటి నుంచి ఉర్సే షరీఫ్

- తొలి రోజు చాదర్, సందల్ వేడుక
- రేపు ఇల్లెందులో భారీ జులూస్
- శోభాయమానంగా దర్గా ప్రాంగణాలు
- వెల్లివిరియనున్న మత సామరస్యం
- సత్యనారాయణపురంలో సందడి

5



పడకేసిన పరిశోధన

- ఆనవాళ్లు కోల్పోతున్న ఫారెస్ట్ రీసెర్చ్ సెంటర్
- కొత్త అటవీ, ఔషధ మొక్కలను కనిపెట్టేందుకు ఏర్పాటుచేసిన కేంద్రం
- 110 హెక్టార్ల భూమి, మౌలిక వసతులకు రూ. కోట్లు వెచ్చింపు
- పట్టించుకోని ప్రభుత్వం

5


సీపీఎం జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

ఎన్నికల హామీలను అమలు చేయాలి

- పేదలకు స్థలంతోపాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

ఖమ్మం టౌన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. జిల్లా సీపీఎం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు. పేదప్రజలకు ఇళ్లు ఇవ్వకుండా వారు ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని నివసిస్తుంటే వారిపై అక్రమంగా పోలీసుకేసులు బనాయించటం (మిగతా 4వ పేజీలో)

పోరాటాల ముద్దుబిడ్డ పోటు ప్రసాద్


పోటు ప్రసాద్ అంతిమయాత్రలో సీపీఐ శ్రేణుల కవాతు

- ఎర్రజెండాకు వన్నె తెచ్చిన యోధుడు
- మాజీ మంత్రి పువ్వాడ, ఎమ్మెల్యేలు కూనంనేని, పాయం
- ఖమ్మంలో ఉద్వేగంగా సాగిన అంతిమ యాత్ర
- మమత ఆస్పత్రికి పార్థివదేహం అప్పగింత

4


పాడె మోస్తున్న కూనంనేని, హేమంతరావు

విలీనం దిశగా
ఎన్డీ విప్లవ పార్టీలు

- కొనసాగుతున్న రెండు పార్టీల ఐక్యత చర్చలు
- ప్రారంభమైన అనుబంధ సంఘాల ఉమ్మడి కార్యక్రమాలు

ఇల్లెందు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి):సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పేరిట కొనసాగుతున్న రెండు విప్లవ సంస్థలు విలీనం దిశగా అడుగులేస్తున్నాయి. ఐదున్నర దశాబ్దాలుగా విప్లవోద్యమ నిర్మాణాల్లో నెత్తుటి త్యాగాలు చేస్తూ ఎన్‌కౌంటర్లలో అనేకమంది దళ కమాండర్లను, నాయకులను కార్యకర్తలను కోల్పోయిన రెండు నక్సల్ గ్రూపుల నడుమ సాగుతున్న ఐక్యతచర్చలు న్యూడెమోక్రసీ శ్రేణు ల్లో నూతన నోత్తేజాన్ని నింపుతున్నాయి. యతీంద్రకుమార్ నాయకత్వంలోని న్యూడెమోక్రసీ, సాధినేని వెంకటేశ్వరరావు నాయకత్వంలోని ఎన్డీ విప్లవ గ్రూపులు విలీనం వైపు చర్చలు జరుపుతున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది.

సాయుధ పోరాట పంథాతో ఆవిర్భవించిన సీపీఐ ఎంఎల్ పార్టీ గత ఐదున్నర దశాబ్దాల కాలంలో అనేక గ్రూపులుగా విడిపోయింది. ఓ వైపు ప్రజాఉద్యమాలు, మరోవైపు పార్లమెంటరీ పంథాలో విప్లవోద్యమాల విస్తరణ లక్ష్యంగా సాగిన సీపీఐ ఎంఎల్ దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లోని శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసి సంతోష్ రాణా, కాపాల ఎర్రయ్య, ఎన్వి కృష్ణయ్య, గుమ్మడి నర్సయ్య వంటివారు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. పదుల సంఖ్యలో జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీలను, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను గెలిపించుకుంది. ప్రత్యేకించి ఇల్లెందు నియోజకవర్గంలో ఆరు పర్యాయాలు విజయం సాధించడం విశేషం.

1977లో ఆవిర్భవించిన ఎంఎల్ పార్టీ ఐదున్నర దశాబ్దాల కాలంలో అనేక చీలికలకు గురైంది. విమోచన ప్రజాపంథా, జనశక్తి, పైలా వాసుదేవరావు వర్గం ప్రతిఘటన, ప్రజాప్రతిఘటన, న్యూడెమోక్రసీలుగా చీలింది. నాయకుల పనితీరు, ఎత్తుగడల పేరిట విప్లవ పార్టీల్లో అనేక చీలికలు వచ్చినా ఉమ్మడి రాష్ట్రంలో బలమైన విప్లవ పార్టీగా న్యూడెమోక్రసీ అవతరించింది. ప్రత్యేకించి ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రాబల్యాన్ని సాధించింది. ఓ వైపు ప్రతిఘటన పోరాటాలు మరో వైపు ఎన్నికల విధానాలతో సాగుతున్న న్యూడెమోక్రసీలోనూ గత ఎనిమిదేళ్లలో నాలుగు పర్యాయాలు చీలికలు సంభవించాయి.

ఎన్డీలో నాలుగు చీలికలు

న్యూడెమోక్రసీ 2013లో యతీంద్రకుమార్, చంద్రన్న నాయత్వాల్లో తొలుత రెండు గ్రూపులుగా చీలింది. అనంతరం యతీంద్రకుమార్ నాయకత్వంలోని ఎన్డీలో మరో చీలిక సంభవించి డీవీ కృష్ణారెడ్డి, పోటు రంగారావు, గుమ్మడి నర్సయ్య, తదితరుల నాయకత్వంలో ఎన్డీగానే ఏర్పాటైంది. అనంతరం 2022 లో మాస్‌లైన్ పార్టీగా ఏర్పాటు చేసుకుని ఖమ్మం జిల్లా కేంద్రంలో జాతీయస్థాయిలో భారీ విలీన సభను సైతం నిర్వహించారు. కాగా యతీంద్రకుమార్ మాత్రం ఎన్డీ పేరిటనే కార్యకలాపాలు సాగిస్తుండగా ఆ పార్టీలో చలపతిరావు, ప్రదీప్, సూర్యం, ఆవులూరి మధు, వేములపల్లి వెంకట రామయ్య, పి.శ్రీనివాస్ వంటి నాయకులు కొనసాగుతున్నారు. ఇదే సమయం లో చంద్రన్న నాయకత్వంలో సాగుతున్న ఎన్డీలో 2024లో సాధినేని వెంకటేశ్వరరావు నాయకత్వంలో మరో చీలిక సంభవించింది. సాధినేని నాయకత్వంలోని ఆ పార్టీ నుంచి రాష్ట్ర నాయకులు గోవర్ధన్, సంధ్య, ఎం.శ్రీనివాస్, అనురాధ, రాము, సాగర్, భిక్షపతి, గౌని ఐలయ్య, తదితర మెజారిటీ రాష్ట్ర కమిటీ నాయకులు వెళ్లిపోగా చంద్రన్న నాయకత్వంలో ఆరెల్లి కృష్ణ, బాస్కర్, ఆశోక్, తదితరులు కార్యకలాపాలు సాగిస్తున్నారు.

ఒకవైపు చీలికలు.. మరో వైపు చర్చలు

ఓ వైపు చీలికలు పీలికలుగా మారుతున్న నక్సలైట్ గ్రూపులు ఐక్యత కోసం మరో వైపు వేర్వేరు విప్లవ సంస్థలతో చర్చలు జరుపతుండటం గమనార్హం. 1992లో పైలా వాసుదేవరావు వర్గం చీలిక దశలోనూ జనశక్తి, తదితర ఏడు విప్లవ పార్టీల మధ్య విలీన చర్చలు జరగడం గమనార్హం. అదే విధంగా 2020లోనూ చంద్రన్న నాయకత్వంలో జనశక్తి యూసీసీఆర్ఐఎంఎల్, యతీంద్రకుమార్‌ల నాయకత్వంలోని రెండు ఎన్డీ గ్రూపులతో నాలుగు విప్లవ సంస్థల విలీన చర్చలు జరిగాయి. అయితే ఈ చర్చలు మొదటి దశ కరోనా సమయంలోనే సాయుధ దళాలతో ఓ రహస్య ప్రదేశంలో జరగడం వల్ల ఆ చర్చలకు హాజరైన ఎన్డీ కేంద్ర కమిటీ నాయకుడు ఎస్కే ముక్తర్ పాషా, యూసీసీ ఆర్ఐఎంఎల్‌కు చెందిన మోహన్‌రెడ్డి, జశ్వంత్ అనే ముగ్గురు నాయకులు వైద్యం పొందలేక మృతి చెందారు.

ఎట్టకేలకు విలీనం వైపు..

ప్రతిఘటన పోరాటాలు మరింత బలోపేతం చేయాలన్న కీలక అంశాలపై ఏకాభిప్రాయంతో సాగుతున్న యతీంద్రకుమార్, సాధినేని వెంకటేశ్వరరావు నాయకత్వంలోని ఎన్డీ పార్టీలు విలీనం చర్చలు జరుపుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇప్పటికే నాలుగు పర్యాయాలు రహస్య ప్రదేశాల్లో సాగిన చర్చలు ఫలవంతం అవుతుండటంతో ఈ రెండు పార్టీలకు చెందిన అనుబంధ ప్రజా సంఘాలు ఉమ్మడిగా రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు చేపడుతున్నాయి. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పీడీఎస్‌యూ స్వర్ణోత్సవ సభలు, పూర్వ విద్యార్థుల సదస్సులు, అమరవీరుల సంస్మరణ సభలు రెండు విప్లవ గ్రూపులు ఉమ్మడిగా నిర్వహిస్తూ తమ ప్రాబల్యం కలిగిన ప్రాంతాల్లో క్యాడర్‌లో ఐక్యతా వాతావరణాన్ని నెలకొల్పుతున్నాయి.



మిరపను ఆశించిన వైరస్

మిరపకు తెగులు..
రైతుకు దిగులు



పైముడత

- అందుబాటులో లేని ఉద్యాన అధికారులు
- విరివిగా రసాయన మందుల వినియోగం
- పెరుగుతున్న పెట్టుబడి వ్యయం

తల్లాడ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): వాతావరణంలో వస్తున్న మార్పుల నేపథ్యంలో మిరప తోటలను తెగుళ్లు ఆశించడంతో రైతులు దిగులు చెందుతున్నారు. మిరప పంటను ఆశిస్తున్న తెగుళ్ల నివారణకు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యల గురించి సకాలంలో సూచనలు, సలహాలు ఇవ్వాల్సిన ఉద్యాన అధికారులు అందుబాటులో లేకపోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. తెగుళ్ల నివారణ కోసం వేలాది రూపాయలు వెచ్చించి తమకు తోచిన రసాయన మందులు స్ప్రే చేస్తున్నప్పటికీ ఫలితం దక్కడం లేదని రైతులు వాపోతున్నారు.

ఈ ఏడాది ఖరీఫ్(వానాకాలం) సీజన్‌లో ఖమ్మంజిల్లాలో 15,825ఎకరాల్లో మిరప సాగుచేశారు. దిగుబడి, ధర బాగుంటే అప్పుల నుంచి బయటపడవచ్చనే ఆశతో ఆగస్టు నెలలో మిరప సాగుచేశారు. నాలుగునెలల నుంచి మిరప పైరును కంటికి రెప్పలా కాపాడుకుంటూ సస్యరక్షణ చర్యలు చేపడుతున్నారు. ఇప్పటివరకు మిరపసాగు కోసం ఎకరాకు రూ.75వేల చొప్పున రైతులు ఖర్చుచేశారు. ప్రస్తుతం మిరప పైరు పూత, పిందె దశలో ఉంది. గత కొన్నిరోజులుగా పగటిపూట ఎండ, రాత్రివేళల్లో చలి అధికమవ్వడంతో మిరప పైరుకు తెగుళ్ల తాకిడి మొదలైంది. మిరప పైరును పైముడత, వైరస్, నల్లి, కొమ్మ ఎండు, కాండంకుళ్లు తెగుళ్లు ఆశిస్తున్నట్టు రైతులు వాపోతున్నారు. మిరప పైరును పైముడత ఆశించడం వల్ల మొక్కలు కుశించుకుపోయి పూత, పిందె రావడం లేదు. వైరస్ తెగుళ్ల వల్ల ఆకులు గడుసుబారి మొక్కలు ఎండిపోతున్నాయి. కొమ్మ ఎండు తెగులుతో మిరప మొక్కలు పైభాగం నుంచి పూర్తిగా ఎండిపోతున్నాయి. నల్లి ఆశించడంతో మిరప మొక్కలకు ఉన్న పూత, పిందె రాలిపోతుంది. ఈ తెగుళ్ల క్రమేణా మిరపతోట అంతా విస్తరిస్తున్నట్లు రైతులు తెలిపారు.

అందుబాటులో లేని ఉద్యాన అధికారులు...

మిరపకు తెగుళ్లు ఆశిస్తున్నప్పటికీ వాటి నివారణ కోసం రైతులకు సస్యరక్షణ చర్యలు చేపట్టాల్సిన ఉద్యాన అధికారులు అందుబాటులో లేరు. జిల్లాలో నాలుగైదు మండలాలకు ఒకరు చొప్పున ఉద్యాన అధికారులు ఉన్నారు. మిరపను ఆశిస్తున్న తెగుళ్లకు సస్యరక్షణ గురించి రైతులకు సకాలంలో సూచనలు, సలహాలు ఇచ్చేవారు కరువయ్యారు.

అందుబాటులో లేని ఉద్యాన అధికారులు

చింతలపాటి శేషగిరిరావు, రైతు, మల్లవరం



జిల్లాలోనే అత్యధిక విస్తీర్ణంలో తల్లాడ మండలంలో రైతులు మిరప సాగుచేశారు. మేము మూడెకరాలు కౌలుకు తీసుకొని ఎకరాకు రూ.25వేల చొప్పున కౌలు చెల్లించి మిరప సాగుచేశా. మిరపకు నల్లి తెగులు ఆశించింది. పూత, పిందె రాలిపోతుంది. వీటి నివారణకు సలహాలు, సూచనలు ఇచ్చే ఉద్యాన అధికారులు అందుబాటులో లేరు. దీంతో నాకు తోచిన రసాయనిక మందులను పిచికారి చేస్తున్నా.

ఈ ఏడాదైనా అప్పులు తీరుతాయనుకున్నా..

నల్గొండ శేషయ్య, రైతు, మల్లవరం



దిగుబడి, ధర బాగుంటే ఈ ఏడాదైనా అప్పుల నుంచి బయటపడవచ్చని ఆశించా. మూడెకరాల్లో మిర్చి సాగు చేశా. ఎకరాకు రూ.75వేల చొప్పున పెట్టుబడులు పెట్టా. గత కొన్నిరోజులుగా మిర్చిపైరును పైముడత, వైరస్ ఆశించి క్రమేణా మిర్చితోట అంతా విస్తరిస్తోంది. మిర్చి సాగు కోసం కౌలుకు తీసుకున్న కౌలు, కొనుగోలు చేసిన సాగునీరు కూడా వృథా అవుతున్నాయి. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి.

దేశానికి ఎర్రజెండానే ప్రత్యామ్నాయం

- కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయకపోతే పోరాటాలకు సిద్ధం
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



సమావేశంలో మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

సుజాతనగర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): భారత కమ్యూనిస్టు పార్టీ (మార్కిస్ట్) సుజాతనగర్ మండల మహాసభలు స్థానిక వేపలగడ్డ గ్రామంలో సీతారం ఏచూరి నగర్‌లోని గుగులోత్ ధర్మా ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని హాజరై మాట్లాడుతూ... దేశానికి కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయం అని, కమ్యూనిస్టుల ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రజా పునాదిని విస్తరింపజేసేలా, వామపక్ష ప్రజాతంత్ర సంఘటన నిర్మాణం లక్ష్యంగా పార్టీ నిర్మాణం పటిష్టం చేయడానికి అన్ని స్థాయిల్లో కార్యకర్తలు పని చేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలతో పాలన సాగిస్తున్నాయన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ వంటి తదితర హిందూ మతోన్మాద శక్తులు వామపక్ష నాయకులపైన దాడులు చేస్తున్నారని, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల ప్రభుత్వమని, కార్పొరేట్లకు పన్ను మినహాయింపులిస్తూ పేదల నుంచి పెద్ద మొత్తంలో పన్నులు వసూలు చేస్తున్నారని అన్నారు. అదానిని కాపాడటం కోసం మోదీ ఉవ్విళ్లూరుతున్నాడని విమర్శించారు. మోదీ ప్రభుత్వ హయాంలో నిత్యావసర ధరలు, ఇంధన ధరలు పెరిగి, నిరుద్యోగం, పేదరికం, అవినీతి, దోపిడీ, పీడన, అసమానతలు తీవ్రంగా పెరిగిపోతున్నాయని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ భర్తీ చేసేందుకు ప్రభుత్వం మీనవేశాలు లెక్కిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ విద్యను అందుబాటులోకి రాకుండా ఎన్ఈపీ పేరుతో కేంద్రం పేదలకు విద్యను దూరం చేయాలని చూస్తోందని విమర్శించారు. జిల్లాలో మూతపడిన పరిశ్రమలను తెరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయాలని లేని ఎడల పోరాటాలకు సిద్ధం అవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు, ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, లిక్కి బాలరాజు, కున్సోత్ ధర్మా, అన్నవరపు సత్యన్నారాయణ, మండల కార్యదర్శి వీర్ల రమేష్, రాంబాబు, నాగేశ్వరరావు, నరేష్, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

మూడోసారి మండల కార్యదర్శిగా వీర్ల రమేష్



సుజాతనగర్ మండలంలోని వేపలగడ్డలో జరిగిన మండల మహాసభలో మండల కార్యదర్శిగా వీర్ల రమేష్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. 22మందితో కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా ఎంపికైన రమేష్ మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాలుగా పార్టీ తలపెట్టిన పనిని సాధించే వరకు పోరాడుతూ నేడు ఈ స్థాయికి ఎదిగానని, గత పోరాటాల ఫలితంగా పార్టీ నన్ను మూడో సారి మండల కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు పార్టీ ముఖ్య నాయకులకు అభినందనలు తెలిపారు. పార్టీ నియమాలకు కట్టుబడి ఉంటూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు.

పోరాటాల ముద్దుబిడ్డ పోటు ప్రసాద్



సంతాపసభలో మాట్లాడుతున్న కూనంనేని

ఖమ్మం సంక్షేమ విభాగం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): 'పోరాటాల యోధుడా.. నిన్ను మరవబోదు ఖమ్మం గడ్డ, నీకిదే తుది లాల్‌సలామ్, సెల్యూట్... అంటూ వామపక్షాల శ్రేణులు.. సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అంతిమయాత్రను ఘనంగా నిర్వహించారు. ప్రసాద్ బుధవారం గుండెపోటుతో మృతి చెందిన విషయం విదితమే. శుక్రవారం ఖమ్మం సీపీఐ కార్యాలయం నుంచి మమత మెడికల్ కాలేజీ వరకు సీపీఐ జెండాలు, ప్రజానాట్యమండలి కళాకారుల నృత్యాల నడుమ అంతిమయాత్ర చేపట్టారు. ప్రసాద్ భౌతికకాయం పాడెను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు మోశారు. అనంతరం మమత ఆస్పత్రికి ప్రసాద్ భౌతికకాయన్ని అప్పగించారు.

పోరాటాల ముద్దుబిడ్డ...

త్యాగాలకు, కమ్యూనిస్టు పోరాటాలు, ఉద్యమాలకు ముద్దు బిడ్డగా ఎర్ర జెండాకు వన్నే తెచ్చిన నిబద్ధత కలిగిన నాయకుడుగా పోటు ప్రసాద్ ఎదిగారని రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ప్రసాద్ అంతిమయాత్రకు ముందు ఖమ్మం సీపీఐ కార్యాలయంలో సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రసాద్‌తో తమకు ఉన్న పోరాటాలు, ఉద్యమ సంబంధాలను గుర్తు చేసుకున్నారు.

కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో చేపట్టిన విద్యుత్ ఉద్యమం, ఇందిరా పార్కు స్వాధీన ఉద్యమం వరకు పోరాటాల్లో ముందు వరసలో ప్రసాద్ నిలిచారని తెలిపారు. 2007 భూ పోరాటాల్లో ముందుండి లాఠీ దెబ్బలు తిని వెనుకున్న నాయకులను పోలీసులకు వ్యతిరేకంగా కదలించారని బావోద్వేగానికి గురైనారు. ఖమ్మం జిల్లా కమ్యూనిస్టుల చరిత్రలో పోటు ప్రసాద్ ఒక ఆధ్యాయంగా చరిత్రలో నిలుస్తారని తెలిపారు.

మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ మమత మెడికల్ కాలేజీ అంకురార్పణలో ప్రసాద్ కీలకంగా వ్యవహరించారని తెలిపారు. తన సోదురుడు పువ్వాడ ఉదయ్‌కుమార్‌తో కలిసి అనేక ఉద్యమాలు చేశారని వివరించారు.

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ సంపూర్ణ కమ్యూనిస్టుగా ప్రసాద్ ఎదిగారని ఈ నాటి కమ్యూనిస్టు నాయకులకు ఆయన రాజకీయ జీవితం ఆదర్శమన్నారు. కమ్యూనిస్టులు బలహీనపడుతున్నారనే సమయంలోనే ప్రసాద్ లాంటి నాయకులు మరణించటంపెద్ద దెబ్బగా పేర్కొన్నారు.

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలోకి తాను రావటంలో ప్రసాద్ ఎంతో కృషి చేశారని, తనకు ఎప్పుడు తోడుగా నిలిచారని తెలిపారు. రాష్ట్ర నీటి పారుదుల, అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు మాట్లాడుతూ నిజాయితిపరుడుగా, నిబద్దత కలిగిన కమ్యూనిస్టుగా ప్రసాద్ ఎదిగారని తెలిపారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్, కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు, మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, సీపీఎం రాష్ట్ర సహాయ కార్యదర్శి పోతినేని సుదర్శన్‌రావు, సీపీఐ సినియర్ నాయకులు పాకాలపాటి వెంకటేశ్వరరావు, మహ్మద్ మౌలానా, రాజేంద్రప్రసాద్, బీ అయోధ్య సంతాప సభలో ప్రసంగించారు.



దమ్మపేట కాశీ అన్నపూర్ణసమేత విశ్వేశ్వరస్వామి ఆలయంలో, వడ్లగూడెంలో దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి వైభవంగా లక్షదీపోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

చన్నీటి స్నానాలు...
నేలపై పడకలు..

(3వ పేజీ తరువాయి)

బాలుర హాస్టల్‌లో కిటికీలకు తలుపులు లేవు. బాత్ రూమ్ గోడలు పాకుడు పట్టి అధ్వానంగా ఉన్నాయి. 62మంది విద్యార్థులకు సగం మందే ఉన్నారు. మిగిలిన వారు ఊళ్లకు వెళ్లారని చెబుతున్నారు. పర్యవేక్షణ కొరవడింది. కృష్ణాపురంలోని బీసీ గురుకులంలో బాత్‌రూంలు అలంకారప్రాయంగా ఉన్నాయి. వాటికి తలుపులు లేవు. బెడ్స్ లేక కిందనే పనుకుంటున్నారు. ఇక్కడ విద్యార్థులకు రగ్గులు ఇవ్వలేదు. స్వెట్టర్లు కూడా లేవు. ఇదే మండలంలోని బనిగండ్లపాడు ఎస్సీ హాస్టల్ భవనం 60 ఏళ్ల క్రితం నిర్మించింది కావడంతో శిథిలావస్థకు చేరింది. బోనకల్ మండలం జానకీపురం హాస్టల్‌లో కిటికీలకు తలుపులు లేక చలి తీవ్రతకు గోనెసంచులు, దుప్పట్లు అడ్డుకట్టుకొని కాలం వెల్లదీస్తున్నారు. బోనకల్ ఎస్సీ బాలికల హాస్టల్‌లో వంటమనిషి లేక వంటకు ఇబ్బందులుపడుతున్నారు. ముదిగొండ బీసీ బాలుర హాస్టల్‌లో బెడ్‌లు లేక పిల్లలు నేలమీదనే పడుకుంటున్నారు. పక్కా భవనాలు లేక ముదిగొండ, వల్లభి హాస్టళ్లు అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయి. వల్లభిలో వేడినీళ్ల సదుపాయం లేకపోవడంతో స్నానం చేసేందుకు చలికి పిల్లలు వణికిపోతున్నారు.

- వైరాలోని ఎస్సీ బాలుర, బాలికల, బీసీ బాలుర హాస్టళ్లు ఉన్నాయి. ఈ హాస్టళ్లలో విద్యార్థులంతా కటికి నేలపైనే చాపలు, దుప్పట్లు అరకొరగా ఉన్న బెడ్లపైన నిద్రించాల్సిన దుస్థితి. చలికి మాత్రం ప్రభుత్వం ఇచ్చిన అరకొర దుప్పట్లతోపాటు తమ ఇళ్ల నుంచి తెచ్చుకున్న దుప్పట్లతో రక్షణ పొందుతున్నారు. కొణిజర్ల మండలంలో పెద్దమునగాల, తనికెళ్లలో ఎస్సీ బాలుర హాస్టళ్లు ఉన్నాయి. వీరికి ఆరేళ్ల కిందట ఇచ్చిన బెడ్లు మాత్రమే ఉన్నాయి. దుప్పట్లు ఉన్నప్పటికీ విద్యార్థులకు స్వెట్టర్లు లేవు. సింగరేణిలోని ఎస్సీ హాస్టల్, ఏన్కూరులోని బీసీ బాలుర హాస్టల్‌లో కూడా విద్యార్థులు కటిక నేలపైనే నిద్రిస్తున్నారు. వీరందరికి దుప్పట్లు సరిపడా ఉన్నాయి.
- సత్తుపల్లిలోని ముస్లిం మైనారిటీ గురుకుల కళాశాలలో 367మంది విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వసతి సరిపోవడం లేదు. పిల్లోస్, పిల్లో కవర్లు, షూష్, దుప్పట్లు, రగ్గులు ఖమ్మంలోని స్టాక్ పాయింట్‌కు రాగా వసతి గృహానికి చేరలేదు. ట్రాన్స్‌పోర్ట్ సమస్య కారణంగా ఇక్కడి నుంచి వెళ్లి తెచ్చుకునే పరిస్థితి లేదు. వారంలో స్కూల్ యూనిఫామ్ ఇస్తామని, పీఈటీ యూనిఫామ్ ఇచ్చారు. కల్లూరు మండలంలోని చిన్నకోరుకొండిలో 34మంది విద్యార్థులున్నారు. ఇక్కడ పిల్లలకు స్నానాలకు చన్నీళ్లు మాత్రమే అందుతున్నాయి.
- ఖమ్మంలోని డిగ్రీ విద్యార్థుల సెల్ఫ్‌మేనేజ్‌మెంట్ హాస్టల్‌లోనూ విద్యార్థులకు ఒక్క దుప్పటి ఇచ్చారు. రగ్గులు ఇవ్వలేదు. గీజర్లు ఏర్పాటుచేశారు. ఖమ్మంలోని ఎస్సీ హాస్టల్‌లో ఆనంద నిలయం భవనం శిథిలావస్థలో ఉంది. కిటికీలు సక్రమంగా లేవు. విద్యార్థులు నేలపై పడుకోవడంతో చలితో ఇబ్బంది పడుతున్నారు. గీజర్లు పనిచేయడంలేదు. దుప్పట్లు లేక ఇబ్బంది పడుతున్నారు. స్వెట్టర్లు కూడా ఇంకా ఇవ్వలేదు.



చిరుమళ్ల ఆశ్రమ పాఠశాలలో చన్నీటితో స్నానాలు

- భద్రాచలంలోని ప్రభుత్వ హాస్టల్స్‌లో పలుచోట్ల తలుపులు, కిటికీలు సక్రమంగా లేవు. దీంతో విద్యార్థులు కింద పడుకుంటున్నారు. ఎస్సీ, బీసీ హాస్టల్స్‌లో చన్నీటి స్నానాలు చేస్తున్నారు. హాస్టల్ భవనం శిథిలావస్థలో ఉంది. దుప్పట్లు ఇచ్చినా రగ్గులు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. చర్ల ఎస్సీ హాస్టల్ అద్దె భవనంలో ఉంది.
- ఇల్లెందులోని హాస్టల్స్‌లో విద్యార్థులు బెడ్లు ఇవ్వలేదు. దీంతో నేలపై పడుకుంటున్నారు. చలికాలం నేలపై పడుకోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. గీజర్ల పంపిణీ చేయలేదు. చన్నీళ్ల స్నానం చేస్తున్నారు. పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో విద్యార్థులు చన్నీటిస్నానాలు చేస్తున్నారు.
- అశ్వారావుపేట నియోజకవర్గంలోని అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాల్లోని హాస్టల్స్‌లో విద్యార్థులు చలికి ఇబ్బందులు పడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతం కావడంతో చలి తీవ్రత ఎక్కువగా ఉంది. విద్యార్థులు చన్నీటితోనే స్నానం చేస్తున్నారు. ఎక్కడ వేడి నీటి సౌకర్యం లేదు. అశ్వారావుపేటలోని ఎస్సీ బాలురు, బీసీ బాలుర హాస్టల్స్‌లో బెడ్స్ లేవు. రగ్గులు అందరికీ లేకపోవడంతో కొందరు ఇంటివద్ద నుంచి తెచ్చుకుంటున్నారు. చలికాలంలో విద్యార్థులు నేలపైనే కూర్చుని భోజనం చేసి నేలపైనే పడుకోవాల్సి రావడంతో ఇబ్బంది పడుతున్నారు. అన్నపురెడ్డిపల్లి బీసీ హాస్టల్ భవనం కిటికీలు లేకపోవడంతో విద్యార్థులు చలిగాలులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చంద్రుగొండలో బెడ్స్, రగ్గులు ఉన్నప్పటికీ సరిపడా బెడ్స్ లేవు. ములకలపల్లి మండలంలో హాస్టల్ భవనం గుమ్మం, కిటికీలకు తలుపులు లేవు, ప్రహరీ కూడా లేదు. ఆరుబయట నీటి తొట్టిలలోని చన్నీళ్లనే స్నానం చేస్తున్నారు. దమ్మపేట మండలంలోని బీసీ, ఎస్సీ హాస్టల్స్‌లో రగ్గులు అరకొరగా ఉన్నాయి.



రైతన్నా..యంత్రాలతో
జర జాగ్రత్త

ఖమ్మం వ్యవసాయం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): వ్యవసాయంలో ఆధునిక, సాంకేతిక పరికరాలు, యంత్రాలు వచ్చి రైతు శ్రమను కొంత మేర తగ్గిస్తున్నాయి. ఆయా పరికాలు, యంత్రాలను వినియోగించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. ఒక్కోసారి యంత్రాల వినియోగంలో సరైన అవగాహన లేక కర్షకుల ప్రాణాలు పోతున్నాయి.

రొటోవేటర్

వ్యవసాయంలో కీలకం ఇది. ప్రస్తుతం రొటోవేటర్ లేనిది.. వ్యవసాయం ముందుకు సాగడం లేదు. ట్రాక్టర్‌కు వెనుక విభాగంలో బిగిస్తారు. వరి నాటు వేసే సమయంలో వినియోగిస్తారు. పొలంలో దున్నుతున్న క్రమంలో రైతులు తెలియక అందులో పడి మృతి చెందుతున్నారు. ట్రాక్టర్ కొన్న సమయంలో 'రోల్ ఓవర్ ప్రొటెక్ట్ స్ట్రక్చర్స్' అనే విడిభాగాన్ని బిగించుకోవాలి. ట్రాక్టర్ డ్రైవర్ సీటు బెల్టు పెట్టుకోవాలి.

ట్రాక్టర్ ట్రాలీ

ట్రాక్టర్ ట్రాలీ నడిపించే సమయంలో మలుపు వద్ద అతివేగంగా.. ఆజాగ్రత్తగా నడపవద్దు. అకాస్మాత్తుగా తిప్పితే ట్రాలీ బోల్తా పడుతుంది. రోడ్డుపై ట్రాక్టర్ నడిపే సమయంలో బ్రేకులను లాక్ చేసుకొని నడపాలి. ట్రాలీలో ఎక్కువ మందిని తరలించొద్దు. సామగ్రి పరిమితికి మించి వేయొద్దు.

తైవాన్‌స్ప్రే

పంటలకు పిచికారీ చేసే సమయంలో చేతులకు, ముఖాలకు మాస్కులు ధరించాలి. గాలికి ఎదురుగా పిచికారీ చేయరాదు. రంగురంగుల వివిధ రకాల మందుల వినియోగంతో అనారోగ్యానికి గురవుతుంటారు. పని పూర్తయ్యాక చేతులు, ముఖం శుభ్రం చేసుకోవాలి.

కోత యంత్రం

వరి నూర్పిళ్లకు ఈ యంత్రాన్ని వాడుతారు. తరలించే క్రమంలో ఒక్కోసారి పైన విద్యుత్తు తీగలకు తగిలే ప్రమాదం పొంచి ఉంది. తీగలు అడ్డుగా ఉంటే విద్యుత్తు శాఖ అధికారుల అనుమతితో యంత్రాన్ని తరలించాలి. డ్రైవర్, సహాయకుడు మాత్రమే వాహనం ఎక్కాలి.

నూర్పిడిలో అప్రమత్తం

మొక్కజొన్న, జొన్న, శనగ పంటలను నూర్పిడి చేయడానికి వాడే యంత్రంతో చాలా జాగ్రత్తగా ఉండాలి. నూర్పిడి సమయంలో చేతులు ఇరుక్కుపోయి తెగిపోయే ప్రమాదం ఉంటుంది. యంత్రం వద్ద ఉండే వారు వదులు దుస్తులు వేసుకోవద్దు. మహిళలు చీర కొంగు, జడను దగ్గరకు కట్టుకోవాలి. పంట వేసేటపుడు చేతులు లోపల పెట్టొద్దు. ఏదైనా ఇరుక్కుపోతే విద్యుత్తు సరఫరా నిలిపేసి మరమ్మతు చేయాలి.

ఎన్నికల హామీలను
అమలు చేయాలి

(3వ పేజీ తరువాయి)

సిగ్గు చేటన్నారు. ఇప్పటికే 20 జిల్లాల్లోని 60కేంద్రాల్లో సుమారు లక్షమంది పేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని, అర్హులైన పేదలందరికీ 120 గజాల స్థలాన్ని ఇచ్చి ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత పలు పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాల సవరణ కోసం ఈ ఏడాది జనవరిలో డ్రాఫ్ట్ నోటిఫికేషన్ జారీ చేసి చేతులు దులుపకొన్నారని, పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా వేతనాలు పెంచలేదని తమ్మినేని విమర్శించారు. పంచాయితీ కార్మికులకు బకాయి పడిన వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శనరావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ డీఏపీ ధరలు విపరీతంగా పెరగటంతో అన్నదాతలపై భారం పడుతుందన్నారు. ప్రభుత్వ వాగ్దానం మేరకు పత్తి, మొక్కజొన్నలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని, అలాగే దొడ్డువడ్లకు బోనస్ ఇవ్వాలని కోరారు. డిసెంబర్‌లో జరిగే సీపీఎం డివిజన్ మహాసభలు, జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పొన్నం వేంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, భూక్యా వీరభద్రం,బొంతు రాంబాబు, వై.విక్రంతోపాటు జిల్లా కమిటీసభ్యులు పాల్గొన్నారు.



వెక్కిరిస్తున్న పరిశోధన బోర్డులు



ధ్వంసమైన షేడ్‌నెట్



నిరుపయోగంగా మొక్కల తొట్లు

పడకేసిన పరిశోధన

- ఆనవాళ్లు కోల్పోతున్న ఫారెస్ట్ రీసెర్చ్ సెంటర్
- కొత్త అటవీ, ఔషధ మొక్కలను కనిపెట్టేందుకు ఏర్పాటుచేసిన కేంద్రం
- 110 హెక్టార్ల భూమి, మౌలిక వసతులకు రూ. కోట్లు వెచ్చింపు
- కేంద్రాన్ని పట్టించుకోని ప్రభుత్వం

అశ్వారావుపేట, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): 1980లో అటవీ మొక్కల అభివృద్ధి, పరిశోధనల కోసం అశ్వారావుపేట మండలం, అచుతాపురం వద్ద ఏర్పాటు చేసిన అటవీ పరిశోధన కేంద్రం క్రియా రహితంగా ఉంది. ఎంతో వైభవంతో ప్రారంభమైన ఈ కేంద్రం ఇప్పుడు కూలిపోయిన షెడ్లు, శిథిల భవనాలు, ఆనవాళ్లు కోల్పోయిన మెడికల్ ప్లాంట్ బ్లాక్‌లు, చిట్టడవిలా మారిపోయిన ఆవరణతో లోపలకు అడుగుపెడితే పెద్ద పెద్ద అడవులు, ఎండి పోయిన మొక్కలు, ఆదరణకు నోచుకోక రోడ్లు కూడా మూసుకుపోయి భయంకరంగా ఉంది. పరిశోధనా ఫలాలను అందించాల్సిన ఈ కేంద్రం ఇప్పుడు ఉసూరుమంటూ ఆదరణ కోల్పోయింది. శిథిల పరిశోధన కేంద్రానికి కాపలాగ అన్నట్టు ఓఅధికారి తప్ప ఇతర సిబ్బంది ఎవ్వరూ లేరు.

ఘతమెంతో ఘనం..

నాలుగు దశాబ్దాల క్రితం మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో అచుతాపురం వద్ద అటవీ పరిశోధన కేంద్రం కోసం 110 హెక్టార్లను ప్రభుత్వం కేటాయించింది. అందులో ఈ ప్రాంతంలో కనపడని కొత్త కొత్త రకాల అటవీ మొక్కల పెంపకం, కొత్త రకాల మొక్కల ఉత్పత్తికి పరిశోధనలు ప్రారంభించారు. వందల రకాల మెడికల్ ప్లాంట్‌ల బ్లాక్‌లను నిర్మించి, మొక్కలను వేశారు. ఇప్పుడు బ్లాక్‌ల వద్ద ఏర్పాటు చేసిన బోర్డులు, చిన్న గోడలు తప్ప ఏమీ కనిపించడం లేదు. మొక్కలకు మందులు కలపడానికి నిర్మించిన షెడ్లు, నీళ్లను నింపే తొట్లెలు, పాడైపోయిన బోర్లు, శిథిలమై కూలడానికి సిద్ధంగా ఉన్న కార్యాలయం భవనం తప్ప ఇప్పుడు అక్కడ ఏమీ కనిపించడం లేదు. ఇప్పుడు ఈ కేంద్రం విద్యుత్ బిల్లులు కట్టే పరిస్థితి కూడా లేదు. అసలు బడ్జెటే లేకపోవంతో పరిశోధనలు సాగడం లేదు. ఇప్పటికైన పాలకులు ఈ పరిశోధన కేంద్రాన్ని పునరుద్ధరించాల్సి ఉంది.

తగ్గిపోతున్న నర్సరీ..

అచుతాపురం పరిశోధన కేంద్రంలో ఇప్పుడు కేవలం ఒక లక్ష అటవీ రకాల మొక్కలను పెంచే నర్సరీ మాత్రమే కనిపిస్తున్నది. తెలంగాణ ప్రభుత్వం హరితహారం ప్రవేశపెట్టకముందు యేటా కొన్ని లక్షల అటవీ రకాల మొక్కలను రాష్ట్రంలోని అటవీ ప్లాంటేషన్‌లకు అవసరమైన మొక్కలను పెంచేది. ఇప్పుడు ప్రతి పంచాయతీలో, మండల కేంద్రాలలో నర్సరీలు ఏర్పాటు చేయడం, ఇతర ప్రాంతాల నుంచి మొక్కలను దిగుమతి చేసుకోవడంపై దృష్టిపెట్టడంతో అప్పటి వరకు ఉన్న పెద్ద నర్సరీ కూడా ఇప్పుడు కుచించుకొని పోయింది.



అచుతాపురం వద్ద ఉన్న అటవీ పరిశోధన కేంద్రం

వృథాగా 500 ఎకరాల స్థలం

కొత్త రకాల అటవీ మొక్కల జనరేషన్‌పై పరిశోధనలకోసమని అచుతాపురం అటవీ పరిశోధన కేంద్రానికి 500 ఎకరాలు, (220 హెక్టార్లు) భూమిని కేటాయించారు. ఇంత పెద్ద ఎత్తున కేటాయించిన భూమి ఇప్పుడు వృథాగా ఉంది. నిర్మించిన భవనాలు, షెడ్లు, షేడ్‌నెట్లు అన్నీ శిథిలమైపోయాయి. వెచ్చించిన కోట్ల రూపాయల సొమ్ము మట్టిపాలయ్యింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వెలుగొందాల్సిన ఈ అటవీ పరిశోధనా కేంద్రం దాని ప్రాభవం కోల్పోయి, ఇప్పుడు దాని నిర్వహణమే భారంగా మారింది.

సజావుగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

- అదనపు కలెక్టర్ శ్రీజ

కారేపల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం విక్రయించేందుకు వస్తున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ అన్నారు. శుక్రవారం మండల ఐకేపీ కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం తీసుకువచ్చిన రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరపై రైతుల స్పందన అడిగి తెలుసుకున్నారు. ఐకేపీ సిబ్బంది ఇప్పటికే 1200 ధాన్యం బస్తాలు కొనుగోచేయడం పట్ల సిబ్బందిని, అధికారులను ఆమె అభినందించారు. అక్కడనుంచి జిల్లా ఉన్నతపాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనంపై విద్యార్థులను అడిగితెలుసుకున్నారు .వంటగది, స్టోర్‌రూంను పరిశీలించారు. సన్నం బియ్యంతో తయారు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.



ధాన్యం కొనుగోలు కేంద్రంలో తనిఖీ చేస్తున్న అదునపు కలెక్టర్

పాఠశాలలో విద్యార్థులకు మరుగుదొడ్లు లేక పోవడంతో ఉపాధ్యాయసిబ్బందిని అడిగారు. విద్యార్థినులకు మాత్రమే మరుగుదొడ్లు ఉన్నాయని విద్యార్థులకు లేవని తెలిపారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఆమె వెంట ఎంపీడీవో సురేందర్, డీటీ లక్ష్మి, ఎంపీవో రవింద్రప్రసాద్, ఎంఈవో జయరాజు, ఏపీఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఫార్మా విలేజ్ రద్దు ప్రజల పోరాట విజయం

- మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు

ఖమ్మం సంక్షేమ విభాగం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): అధికారంలో ఉన్న ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తుల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేస్తే పది కాలాలు పాటు పరిపాలనలో ఉంటాయని, వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో ఫార్మా కంపెనీ రద్దు ప్రకటన వెనుక ప్రజల పోరాటాలు విజయమని సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రజలు, రైతుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేయకుండా ప్రభుత్వమే ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవటంతో ఇటువంటి ఉద్యమాలు ఏర్పాడుతున్నాయని తెలిపారు.

లగచర్ల ప్రజల పోరాటాలు వెనుక వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల అండ ఉందన్నారు. 2013 భూ సేకరణ చట్టం మేరకు మాత్రమే రైతులు, ప్రజల నుంచి భూ సేకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

రద్దీకి అనుగుణంగా అదనపు బస్సు సర్వీసులు

- ఆర్టీసీ ఆర్ఎం సరిరామ్ నాయక్

సత్తుపల్లిరూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా రీజియన్ వ్యాప్తంగా అదనపు సర్వీసులు నడిపిస్తున్నట్లు ఆర్టీసీ ఆర్ఎం సరిరామ్ నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన ఆకస్మికంగా సత్తుపల్లి ఆర్టీసీ డిపో సందర్శించగా పలు రికార్డులను తనిఖీ చేశారు. అంతకు ముందు బస్టాండ్, సైకిల్ స్టాండ్, గ్యారేజీ, ఖాళీ స్థలాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అన్ని డిపోల్లో ఉద్యోగుల కోసం ఆటవిడుప కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సంస్థల లాభాల బాటలో నడవాలంటే ఉద్యోగుల మానసిక స్థితిపై ఆధారపడి ఉంటుందన్నారు. రీజియన్‌లో శబరిమలైకు సత్తుపల్లి డిపో బస్సు వెళ్లి రాగా ప్రస్తుతం మూడు బస్సుల బుకింగ్ పూర్తయ్యాయని, భక్తులకు గైడ్‌గా వ్యవహరిస్తూ క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చుతున్న ఆర్టీసీ ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి విజయశ్రీ, ఎంఎఫ్ సిలివేరు సాహితీ, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



సత్తుపల్లిలో సూచనలిస్తున్న ఆర్ఎం

కేసీఆర్ ప్రభుత్వంలో విద్యారంగంపై నిర్లక్ష్యం: యూటీఎఫ్

బోనకల్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): నాడు కేసీఆర్ ప్రభుత్వం విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేయగా, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం సానుకూలత ధోరణితో ముందుకెళ్తుందని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోదా వెంకట నాగ మల్లేశ్వరరావు తెలిపారు. బోనకల్‌లో శుక్రవారం జరిగిన సంఘ మండల మహాసభలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడుల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన జరుగుతున్నా, తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలకు పిల్లలను పంపించడం ఆవేదనను కలిగిస్తుందన్నారు. జాతీయ విద్యా విధానాన్ని తమ సంఘం వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఉపాధ్యాయ సమస్యల పై శాసన మండలిలో పోరాడిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని మరోసారి గెలిపించుకోవాలని సూచించారు.



మాట్లాడుతున్న నాగమల్లేశ్వరరావు

అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా గుగులోతు రామకృష్ణ, అధ్యక్షుడిగా గార్లపాటి చిన రంగారావులతో పాటు మరి కొందరిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో దామాల పుల్లయ్య, యూటీఎఫ్ జిల్లా, మండల నాయకులు వల్లంకొండ రాంబాబు, సదాబాబు, లక్ష్మణరావు, సక్రం, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

క్రైం సమాచారం

భర్తపై భార్య హత్యాయత్నం

- మద్యం సేవించి రావడంతో కత్తితో దాడి..



గాయపడిన రవిని ఆస్పత్రికి తరలిస్తున్న పోలీసులు

వైరా, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): వైరా మండలంలోని గొల్లపూడిలో భర్తపై భార్య కత్తితో హత్యాయత్నానికి పాల్పడిన ఉదంతమిది. భర్త పోరళ్ల రవిపై భార్య లక్ష్మి కత్తితో దాడిచేసిన సంఘటన శుక్రవారం తీవ్ర సంచలనమైంది. మూడు సంవత్సరాల నుంచి భార్యాభర్తలైన రవి, లక్ష్మి మధ్య కుటుంబ కలహాలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలోనే రవి మద్యానికి అలవాటుపడ్డాడు. గత ఏడాది కిందటి వరకు వైరా మండల విద్యాశాఖలో రెబ్బవరం క్లస్టర్ సీఆర్పీగా పనిచేసిన రవి విధులు నిర్వహించే సమయంలో కూడా మద్యం సేవించాడనే ఆరోపణలపై అధికారులు సీఆర్పీ విధుల నుంచి తొలగించారు. అప్పటివరకు కొద్దిగా ఉన్న కుటుంబ కలహాలు మరింత తీవ్రమయ్యాయి. భార్యాభర్తలు ప్రతిరోజూ గొడవపడుతున్నారు. గతనెల 22న అయ్యప్ప మాల దీక్ష తీసుకున్న రవి ఐదురోజుల కిందట తన ఇంటి పేరుతో ఉన్న ఒకరు చనిపోవడంతో ఆ దీక్షను విరమించాడు. తిరిగి మళ్లీ యథావిధిగా మద్యానికి అలవాటుపడ్డాడు. శుక్రవారం ఉదయం మద్యం సేవించిన రవి ఇంటికి వెళ్లి భార్యతో గొడవకు దిగడంతో ఆమె ఆగ్రహంతో ఇంట్లో ఉన్న కత్తితో రవిపై దాడిచేసింది. పొట్ట, గడ్డం, వీపు వెనుకభాగంలో కత్తిపోట్లు దిగాయి. తీవ్ర రక్తస్రావం కావడంతో బాధితుడి సోదరుడు కృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వైరా ఎస్ఐ వంశీకృష్ణ భాగ్యరాజ్ తమ సిబ్బందితో హుటాహుటిన సంఘటనాస్థలానికి చేరుకొని రవిని చికిత్స కోసం ఖమ్మం తరలించారు. లక్ష్మిపై హత్యాయత్నం కేసు పోలీసులు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

చలిమంట కాగుతూ వృద్ధురాలికి తీవ్ర గాయాలు

జూలూరుపాడు, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన 65 ఏళ్ల వృద్ధురాలు మోటపోతుల మాణిక్యం చలిమంట కాగుతూ నిప్పు అంటుకుని గాయపడిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. మాణిక్యం చలి నుంచి ఉపశమనం పొందేందుకు తమ ఇంటి సమీపంలోనే తెల్లవారిజామున మంటలు వేసుకుని చలికాగుతోంది. ఈ క్రమంలో దుస్తులకు మంటలు అంటుకుని శరీరం కాలింది. దీంతో ఆమె తట్టుకోలేక పక్కనే ఉన్న నీటి తొట్టిలోకి దూకింది. శరీరం కాలిపోవడంతో ఆమెకు చికిత్సలు అందించేందుకు కుటుంబసభ్యులు జూలూరుపాడులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

గ్రామాల్లో వరుస దొంగతనాలు...

మధిర రూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మధిర మండలం పట్టపగలే వరుస దొంగతనాలు జరుగుతుండటంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. గురువారం మడుపల్లి గ్రామంలో పట్టపగలే వేమిరెడ్డి నారాయణ రెడ్డి ఇంట్లో దొంగలు చొరబడి బీరువాలోని రూ.రెండులక్షల విలువైన బంగారం, రూ.25వేల నగదు ఎత్తుకెళ్లారు. దీనిపై టౌన్ పోలీసులకు శుక్రవారం ఉదయం బాధితులు ఫిర్యాదు చేశారు. ఆత్కూరు గ్రామంలోనూ గురువారం ఉదయం మీనుగు నాగయ్య ఇంట్లో దొంగలు పడి రూ.లక్షన్నర దోచుకెళ్లారు. పట్టపగలే గ్రామాల్లో వరుస చోరీలు జరుగుతుండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

పోగొట్టుకున్న గొలుసు అప్పగింత



మహిళకు నల్లపూసల గొలుసు అందజేస్తున్న దృశ్యం

భద్రాచలం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో గురువారం రాత్రి నల్లపూసల గొలుసు పోగొట్టుకున్న బాధితురాలికి ఎస్‌పీఎఫ్ సిబ్బంది అందజేశారు. ఎస్‌పీఎఫ్ సిబ్బందికి నల్లపూసల గొలుసు లభ్యం కాగా ఈ విషయాన్ని ఈవో ఎల్.రమాదేవి దృష్టికి తీసుకెళ్లారు. గొలుసు పోగొట్టుకున్న మహిళను గుర్తించి అందజేయాలని ఈవో సూచించారు. శుక్రవారం నల్లపూసల గొలుసు పోగొట్టుకున్న మహిళ వచ్చి తగిన ఆధారాలను చూపించడంతో ఆమెకు అందజేశారు. విధి నిర్వహణలో నిజాయితీగా వ్యవహరించి నల్లపూసల గొలుసు పోగొట్టుకున్న మహిళకు అందజేసిన ఎస్‌పీఎఫ్ సిబ్బందిని దేవస్థానం ఈవో రమాదేవి సిబ్బంది భక్తులు అభినందించారు.

నేటినుంచి ఉర్సేషరీఫ్ మహోత్సవాలు

- తొలి రోజు చాదర్, సందల్ వేడుక
- రేపు ఇల్లెందులో భారీ జులూస్
- శోభాయమానంగా ముస్తాబైన దర్గా ప్రాంగణాలు

ఇల్లెందు, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): మత సామరస్యానికి ప్రతీకగా, వేలాదిమంది భక్తుల ఇలవేల్పుగా భాసిల్లుతున్న హజరత్ నాగులమీరా మౌలాచాన్ దర్గా షరీఫ్ 22వ ఉరుసు మహోత్సవాలు శని, ఆదివారాలు వైభవంగా జరగనున్నాయి. యేటా ఇల్లెందు మండలం సత్యనారాయణపురం అటవీ ప్రాంతంలో ఉన్న హజరత్ నాగుల్‌మీరా దర్గా ఉర్సుషరీఫ్ వేడుకలను రాష్ట్రం నలుమూలల నుండి వేలాదిమంది భక్తులు హాజరవుతారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భారీ ఎత్తున జరిగే ఉర్సు వేడుకల్లో ఇల్లెందు హజరత్ నాగుల్‌మీరా దర్గా వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతాయి. వేడుకలు ఘనంగా జరపడానికి నిర్వాహక కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది. దర్గా ప్రాంగణాల్లో శోభాయమానంగా రంగురంగుల విద్యుద్దీపాల అలంకరణలు, భారీ సెట్టింగులతో తీర్చిదిద్దారు. శనివారం హజరత్ ఖాసీం దుల్హా దర్గాషరీఫ్‌లో ప్రత్యేకపూజల అనంతరం వేడుకలు ఛాదర్, సందల్ కార్యక్రమాలతో ప్రారంభమవుతాయి. ఆదివారం పట్టణంలోని హజరత్ ఖాసీం దుల్హా దర్గాషరీఫ్ నుంచి వైభవంగా జులూస్ వేడుకలు ప్రారంభమై 10కిలోమీటర్ల దూరంలో ఉన్న హజరత్ నాగుల్‌మీరా దర్గా మౌలాచాన్ దర్గా వరకు కన్నుల పండుగగా సాగుతుంది. జులూస్‌లో ఒంటెలు, గుర్రాల బగ్గీలపై హజరత్ నిషానీలను, హజరత్ పతాకాలను ప్రతిష్ఠించి ఊరేగిస్తారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాలనుంచి వాయిద్య, నృత్యబృందాలు, ఫకీర్లు, మాటీలు, మహిళల కోలాటాలు, అయ్యప్పమాలాధారులు తదితరులు విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాటు చేస్తారు. వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు గత 10రోజులుగా నిర్వాహక కమిటీ సన్నాహాలు చేస్తున్నది. వివిధ జిల్లాల నుంచి తరలివచ్చే వేలాదిమంది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా కమిటీ విస్తృత ఏర్పాట్లు గావించింది.



భక్తుల పూజలు అందుకోనున్న హజరత్ నాగులమీరా



మాట్లాడుతున్న వీవీ పాలెం సొసైటీ చైర్మన్ రావూరి సైదుబాబు, కార్పొరేటర్ కరుణ

రుణమాఫీలో దేశానికే ఆదర్శం

- సేద్యం చేసే రైతే వ్యవసాయ శాఖ మంత్రి కావడంతోనే ఘనత
- వీవీ పాలెం సొసైటీ అధ్యక్షుడు రావూరి సైదుబాబు

ఖమ్మం సంక్షేమ విభాగం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): సేద్యం చేసే రైతు తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించడంతో, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో, రాహుల్‌గాంధీ హామీ ఇచ్చిన వరంగల్ డిక్లరేషన్‌కు కట్టుబడి ఏకకాలంలోనే 22లక్షల మంది రైతులకు రూ.18వేల కోట్లు రుణమాఫీ చేసి దేశంలోనే తెలంగాణ ఆదర్శవంతంగా నిలిచిందని వీవీపాలెం సొసైటీ చైర్మన్ రావూరి సైదుబాబు పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలోను ఈ స్థాయిలో రైతు రుణమాఫీ జరగలేదన్నారు. ఇంకా రుణమాఫీ అమలు కావాల్సిన రైతులకు అందుతుందన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా పథకాలు, సన్న వడ్లకు బోనస్, వ్యవసాయ యాంత్రీకరణ పథకాలను అమలు చేస్తోందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ప్రతిసారి రైతులకు అండగా నిలుస్తోందని అన్నారు. అందుకే శనివారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించే రైతు పండుగ మహాసభను రైతులందరూ విజయవంతం చేయాలని కోరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి రైతులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్పొరేటర్ రావూరి కరుణ, సొసైటీ డైరెక్టర్లు గుండే ఆదినారాయణ, మొర్రిమేకల నాగేశ్వరరావు, నల్లమల్లు ఆనంద్, చంద్ర రాంబాబు, సంక్రాంతి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విదేశాల్లో ఉన్నతవిద్యకు స్కాలర్‌షిప్

ఖమ్మంటౌన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించే మైనారిటీ విద్యార్థులకు ముఖ్యమంత్రి విదేశీ విద్యాపథకం కింద స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి కస్తాల సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఎంపిక చేసిన విదేశీ యూనివర్సిటీల్లో అడ్మిషన్లు పొందిన విద్యార్థులు మాత్రమే ఈ పథకానికి అర్హులన్నారు. డిగ్రీలో(ఇంజనీరింగ్)లో 60శాతం మార్కులు ఉండి పోస్ట్ గ్యాడ్యుయేషన్ చేసేందుకు, పీజీలో 60శాతం మార్కులు వచ్చి డాక్టరేట్(పీహెచ్‌డీ)చేయాలనుకునే వారు మాత్రమే దరఖాస్తు చేయాలన్నారు.

ఎన్డీ అజ్ఞాత దళ కమాండర్ అరెస్టు

- పూనెం రమేష్‌పై ఆరు కేసులు
- ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను



పూనెం రమేష్ అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను

ఇల్లెందు టౌన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): న్యూడెమోక్రసీ అజ్ఞాత దళకమాండర్ పూనెం రమేష్‌బాబు అలియాస్ రమేష్, అలియాస్ వినోద్‌ను శుక్రవారం ఇల్లెందు మండలం ఎల్లాపురంలో అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూనెం రమేష్ 2013 నుంచి అజ్ఞాత దళంలో తిరుగుతున్నాడని ఇతడిపై గతంలోనే వ్యాపారులను బెదిరించిన కేసులు, ఫారెస్ట్ అధికారులను బెదిరించిన కేసులు ఉన్నాయని, ఇల్లెందు సబ్ డివిజన్‌లో ఆరు కేసుల్లో నిందితుడుగా ఉన్నాడని తెలిపారు.

అజ్ఞాతంలో పని చేస్తున్న దళసభ్యులు, నాయకులు స్వచ్ఛందంగా జనజీవన స్రవంతిలోకిరావాలని ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేశారు. జనజీవన స్రవంతిలో కలిసిన వారికి గౌరవప్రదమైన పునరావాసం కల్పించటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతూ అమాయకుల వద్ద నుంచి చందాలరూపంలో దౌర్జన్యంగా డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. డబ్బులు ఇవ్వకుండా నిరాకరించిన వారిని బెదిరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల సీఐ రవీందర్ పాల్గొన్నారు.

వడ్డీ వ్యాపారి ఇంటిముందు నిరసన

ఖమ్మంక్రైం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): తమకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఓ కుటుంబం వడ్డీ వ్యాపారి ఇంటి ముందు శుక్రవారం నిరసనకు దిగింది. నగరంలోని వీడియోస్‌కాలనీలో నివాసం ఉండే ఓ వడ్డీ వ్యాపారి నగరానికి చెందిన ఇద్దరు వ్యక్తుల నుంచి సుమారు రూ.2కోట్లకుపైగా రెండు సంవత్సరాల క్రితం అప్పుగా తీసుకున్నాడు. చెక్కులు, ప్రాంసరీ నోట్లు ఇచ్చాడు, కానీ రెండేళ్ల నుంచి కనీసం వడ్డీకూడా ఇవ్వడంలేదని బాధితులు తెలిపారు. దీంతో డబ్బులు ఇవ్వాలని వడ్డీ వ్యాపారి ఇంటి ముందు నిరసన తెలిపారు.

అయ్యప్ప దర్శనానికి వెళ్లి చెన్నారం వాసి మృతి

నేలకొండపల్లి, నవంబరు29(ఆంధ్రజ్యోతి): శబరిమలైలోని అయ్యప్పస్వామి దర్శనానికి వెళ్లి నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన శనగాని వెంకన్న(34) అనారోగ్యంతో మృతి చెందిన సంఘటన ఆలస్యంగా తెలిసింది.

వివరాల ప్రకారం చెన్నారానికి చెందిన శనగాని వెంకన్న అయ్యప్ప దీక్ష తీసుకున్నాడు. ఈనెల 26న దాదాపు 60 మంది అయ్యప్ప మాలధారులతో కలిసి దర్శనానికి వెళ్లాడు. అయ్యప్ప దర్శనం అయిన తర్వాత 28న ఇళ్లకు తిరుగు ప్రయాణం అయ్యారు. తిరుగు ప్రయాణంలో కొట్టాయం వద్ద వాంతులు, విరోచనాలు కావటంతో వెంట ఉన్నవారు వెంటనే వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ వెంకన్న మృతి చెందినట్లు సమాచారం. వెంకన్నకు భార్య, ఇరువురు కుమార్తెలున్నారు.





వ్యవసాయ కార్మికులకు జీవనభృతి అందించాలి

ఖమ్మంరూరల్, నవంబరు29(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను నెరవేర్చాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని శుక్రవారం తహసీల్దార్ రాంప్రసాద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా సీఎం రేవంత్ రెడ్డి నేటికి జీవనభృతి ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వినితిపత్రం ఇచ్చిన వారిలో మలీదు నాగేశ్వరరావు, మల్లయ్య, హనుమంతురావు, యాదగిరి, పూలమ్మ, తదితరులు ఉన్నారు.

అసంపూర్తిగా హైలెవల్ వంతెన

- 2017లో శంకుస్థాపన
- నాలుగేళ్లుగా నిల్చిపోయిన
- అప్రోచ్ రోడ్ల పనులు
- అడ్డంకిగా భూసేకరణ
- పట్టించుకోవాలని ప్రజల విజ్ఞప్తి

మధిరరూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మధిర మండలం ఇల్లూరు-ఖమ్మంపాడు గ్రామాల మధ్య వైరా ఏటిపై నిర్మించిన హైలెవల్ వంతెన నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోయింది. వంతెన కానాలు పూర్తయినప్పటికీ అప్రోచ్‌రోడ్డు పనులు నాలుగేళ్లుగా నిల్చిపోయాయి. 2017లో అప్పటి రోడ్లు భవనాలశాఖ మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు ఇల్లూరు వద్ద హైలెవల్ వంతెన నిర్మాణానికి రూ.15కోట్లు మంజూరు చేయించి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసి ఏడు సంవత్సరాలవుతున్నా పనులు నేటికీ పూర్తికాలేదు. హైలెవల్ వంతెన తోపాటు వైరా నది ఏటిలో చెక్‌డ్యాం పనులను కూడా ప్రారంభించారు. ఆ చెక్‌డ్యాం పనులు కూడా 60శాతం మాత్రమే పూర్తయ్యాయి. హైలెవల్ వంతెనకు కానాలను నిర్మించి వదిలేశారు. అప్రోచ్ రోడ్డును మాత్రం ప్రారంభించలేదు.


అప్రోచ్ రోడ్డు నిర్మించాల్సిన ప్రదేశం ఇదే

అడ్డంకిగా భూసేకరణ..

అప్రోచ్ రోడ్లు వేసేందుకు రైతుల పొలాల్లో నుంచి భూమిని ప్రభుత్వం కొనుగోలు చేయాల్సి ఉంది. అయితే అప్రోచ్‌రోడ్లు వేయాలంటే ఇల్లూరు, ఖమ్మంపాడు గ్రామాలకు చెందిన పలువురు రైతుల పొలాల గుండా వేయాలి. అయితే నాలుగేళ్ల క్రితం అధికారులు రోడ్లు వేసేందుకు మార్కింగ్‌చేసి భూములు కోల్పోయే రైతులకు ఎకరాకు రూ.12లక్షలు ఇచ్చేలా నిర్ణయించారు. ప్రభుత్వ మార్కెట్ విలువ ఎకరాకు అప్పుడు రూ.రెండులక్షలు మాత్రమే ఉంది. కానీ ఆతర్వాత మార్కెట్ విలువ రూ.నాలుగులక్షలకు పైగా ఉండటంతో ప్రస్తుతం తమకు ఎకరాకు రూ.24లక్షల రేటు చెల్లించి అప్రోచ్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రెండుగ్రామాల ప్రజలు వంతెన నిర్మాణం పూర్తిచేసి అప్రోచ్‌రోడ్లు వేయాలని పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అయినా ప్రయోజనం లేకుండాపోయింది.

వంతెన పూర్తి అయితే మెరుగుపడనున్న రవాణా సౌకర్యం

ఇల్లూరు-ఖమ్మంపాడు గ్రామాల మధ్య హైలెవల్ వంతెన, అప్రోచ్ రోడ్ల పనులు పూర్తయి ప్రారంభిస్తే ఆంధ్రా-తెలంగాణ రాష్ట్రాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది. ఎర్రుపాలెం మండలం మీనవోలు నుంచి దెందుకూరు, ఖమ్మంపాడు మీదుగా ఇల్లూరు గుండా ఆంధ్రాలోని నందిగామ మండలంలోని పలు గ్రామాలకు చేరుకోవడానికి, నందిగామ-విజయవాడ జాతీయ రహదారి చేరుకోవడానికి ఈ రహదారి బాగా ఉపయోగపడుతుంది. దీని నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందోనని రెండు రాష్ట్రాల ప్రజలు ఎదురుచూస్తున్నారు.


వైరా ఏటిపై అసంపూర్తిగా ఉన్న వంతెన

చెక్‌డ్యాం పనులు పూర్తయితే రైతులకు మేలు

వంతెన నిర్మాణ పనులు ప్రారంభించినప్పుడే ఈ వంతెన కానాల కింద ఏటిలో చెక్‌డ్యాం పనులు ప్రారంభించారు. ఈ చెక్‌డ్యాం పనులు పూర్తయితే ఇల్లూరు, ఖమ్మంపాడు గ్రామాలకు చెందిన రైతుల పొలాలకు పుష్కలంగా నీరందడంతోపాటు తాగు, సాగునీటి పథకాలకు నీరు పుష్కలంగా అందుతుంది. 60శాతం మేర పనులు చేశారు. ఇటీవల భారీ వర్షాలకు చెక్‌డ్యాం గోడ వద్ద ఇసుక మేటలు వేసింది.

మంత్రులు స్పందించి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి..

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వంతెన నిర్మాణ పనుల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్ల కింద పొలాలు కోల్పోతున్న రైతులకు న్యాయం చేసి రోడ్ల పనులు ప్రారంభించాలని, రెండు రాష్ట్రాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వంతెన పనులు మూలనపడ్డాయి
మెట్టెల ప్రసాద్, రైతు, ఇల్లూరు



ఏడు సంవత్సరాల క్రితం హైలెవల్ వంతెన పనులకు శంకుస్థాపన చేశారు. పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఏళ్లు గడుస్తున్నా పూర్తికావడం లేదు. దీని నిర్మాణం పూర్తిచేస్తే రెండు రాష్ట్రాల్లోని పలు మండలాల ప్రజలకు ఎంతో ఉపయోగం. ప్రజాప్రతినిధులు స్పందించాలి.

పొలాలు పోయే రైతులకు న్యాయం చేయాలి
దుగ్గినేని వెంకట్రామయ్య, రైతు, ఇల్లూరు



వంతెన నిర్మాణ అప్రోచ్ రోడ్ల కింద పొలాలు కోల్పోయే రైతులకు న్యాయమైన రేటు ప్రభుత్వం అందించాలి. ఈ విషయాన్ని ఇప్పటికే అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. నా పొలం 77సెంట్లు పోతుంది. న్యాయమైన రేటు ఇచ్చి అప్రోచ్ రోడ్లు నిర్మించి హైలెవల్ వంతెనను వినియోగంలోకి తీసుకురావాలి.

రైతుబజార్ కూరగాయల ధరలు

(కిలో ఒక్కంటికి రూపాయల్లో)

టమాటా	56 రూ.
వంకాయ	34
గుత్తి వంకాయ	48
బీరకాయ	54
పచ్చిమిర్చి	34
కాకరకాయ	34
బెండకాయ	28
పొట్లకాయ	34
దోసకాయ	28-48
చిక్కుడు	68
నాటుచిక్కుడు	120
గోరుచిక్కుడు	28
క్యాబేజీ	34
దొండ	34-40
సొరకాయ	20
క్యారెట్	58
క్యాప్సికం	48
అలుగడ్డ	38
ఉల్లిగడ్డ	60-70
కోడిగుడ్ల ట్రే (30 గుడ్లు)	185
కొత్తిమీర కట్ట	40

- ఆంధ్రజ్యోతి, ఖమ్మం మార్కెట్

ఇద్దరు మహిళల బంగారు గొలుసుల చోరీ

ఖమ్మంక్రైం,నవంబరు 29(ఆంధ్రజ్యోతి): వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు మహిళల మెడలో బంగారు గొలుసులను గుర్తుతెలియని వ్యక్తులు లాక్కెల్లారు. ఈ సంఘటన శుక్రవారం సాయంత్రం ఖమ్మం నగరంలో జరిగింది. నగరంలోని ఓ ప్రైవేటు కళాశాలలో లెక్చరర్‌గా విధులు నిర్వహించే నాగమణి లకారం ట్యాంక్‌బండ్ సమీపంలో నడుచుకుంటూ వెళుతున్నారు. ఈక్రమంలో గుర్తుతెలియని వ్యక్తి ద్విచక్ర వాహనంపై వచ్చి మెడలోని బంగారు గొలుసును లాక్కుని పారిపోయాడు. దీంతో బాధితురాలు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా అదే ప్రాంత సమీపంలో మరో మహిళ నడుచుకుంటూ వెళ్తుండగాడగా, మరో గుర్తుతెలియని వ్యక్తి ద్విచక్రవాహనంపై వచ్చి మహిళ మెడలో గొలుసును లాక్కుని పారిపోయాడు. ఈ ఘటనపై వివరాలు తెలియాల్సిఉంది.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ


దుస్తులు పంపిణీ చేస్తున్న పులన్‌దేవి

తిరుమలాయపాలెం, నవంబరు29(ఆంధ్రజ్యోతి): తిరుమలాయపాలెంఆలోని గిరిజన బాలికల వసతిగృహంలో విద్యార్థినులకు శుక్రవారం వసతిగృహ సంక్షేమాధికారి పూలన్‌దేవి దుస్తులు అందించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వ వసతిగృహంలో అన్ని సౌకర్యాలున్నాయని, వీటిని సద్వినియోగించుకోవాలన్నారు.

సినిమా (CINEMA)

నగరంలో చిత్రాలు..

వినోద:	లక్కీభాస్కర్
శ్రీనివాస:	అమరన్
సాయిరాం:	మెకానిక్‌రాకీ
కేపీఎస్:	కేశవ చంద్రరమావత్
తిరుమల:	రోటీ కపడా రోమాన్స్
సినీ గెలాక్సీ:	జీబ్రా

హలో ఆర్టీసీ

ఖమ్మం కొత్త బస్టాండ్	
డిపో మేనేజర్ల నెంబర్లు:	9959225958
బస్టాండ్ ఎంక్వయిరీ:	9959225979
కార్గోసేవల నెంబరు:	9154298589
ఖమ్మం పాతబస్టాండ్	
డిపో మేనేజర్ల నెంబర్లు:	9959225958
బస్టాండ్ ఎంక్వయిరీ:	9959225965
కార్గోసేవల నెంబరు:	9704345599
సత్తుపల్లి బస్టాండ్	
డిపో మేనేజర్ల నెంబర్లు:	9959225962
బస్టాండ్ ఎంక్వయిరీ:	9959225990
కార్గోసేవల నెంబరు:	9154298595
మధిర బస్టాండ్	
డిపో మేనేజర్ల నెంబర్లు:	9959225961
బస్టాండ్ ఎంక్వయిరీ:	7382925289
కార్గోసేవల నెంబరు:	8143765370

రేపు విశ్వబ్రాహ్మణ వన సమారాధన

ఖమ్మం సాంస్కృతికం: ఖమ్మం విశ్వబ్రాహ్మణ వనసమారాధన కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గొల్లగూడెం రోడ్‌లోని పొదిల వెంకటేశ్వర్లుమామిడితోట(బృందావన గార్డెన్స్)లో నిర్వహిస్తున్నట్లు కమిటీ చైర్మన్లు విశ్వనాధుల పాపాచారి, విజయగిరి సదానందచారి ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో విశ్వబ్రాహ్మణులందరూ కుటుంబ సమేతంగా హాజరుకావాలన్నారు.

రేపు రెడ్డి ఉద్యోగుల వనభోజనాలు

ప్రభుత్వరెడ్డి ఉద్యోగుల వనభోజన కార్యక్రమం ఆదివారం బల్లేపల్లిలోని మలీదు జగన్ మామిడి తోటలో నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

నగరంలో ఆధ్యాత్మిక శోభ

ముగిసిన మహారుద్రాభిషేకం



ఖమ్మంసాంస్కృతికం, నవంబరు29(ఆంధ్రజ్యోతి): లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ ఖమ్మంలో నిర్వహించిన సహస్రచండీ సహిత మహారుద్రాభిషేకం శుక్రవారం ముగిసింది. మమతారోడ్‌లో ఈనెల24 నుంచి నిత్యం ఉదయం సాయంత్రం వేళల్లో హోమాలు, యాగాలు జరిపించారు. కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నగర ప్రముఖులు హాజరై క్రతువులు జరిపించారు. రోజూ వంద మందికిపైగా దంపతులతో పాటు వేలాదిగా భక్తులు హాజరయ్యారు. శుక్రవారం ముగింపు కార్యక్రమం సందర్భంగా యాగకర్త దండ్యాల లక్ష్మణరావు, స్థలదాత గుర్రం మురళి దంపతుల ఆధ్వర్యంలో యాజ్ఞిక బ్రహ్మ రాజోలు భాను రవికిరణ శర్మ క్రతువులు జరిపించారు. జమాదులు, రాష్ట్రభృత్తులు, ప్రాయశ్చిత్త హోమాలు, శాంతి కల్యాణం, మహాపూర్ణాహుతి జరిపించారు. అన్నప్రసాద వితరణ జరిపించారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం

ఖమ్మంసాంస్కృతికం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): శివపార్వతుల కళ్యాణోత్సవం శుక్రవారం ఖమ్మం మామిళ్లగూడెంలో కమనీయంగా జరిగింది. రామాలయం వద్దగల డైమండ్ టవర్స్ వాసులు కార్తీక మాసం సందర్భంగా ఈ కళ్యాణోత్సవాన్ని జరిపించారు. లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ పదిహేనేళ్లుగా క్రమం తప్పకుండా కల్యాణం జరిపిస్తున్నారు. ముందుగా దేవతా విగ్రహాలను మేళతాళాలతో కల్యాణ వేదికవద్దకు తీసుకు రావటంతో దారిపొడవునా భక్తులు సంప్రదాయ పద్ధతుల్లో ఉత్సవమూర్తులను స్వాగతించారు. వేదుల రామకృష్ణశర్మ ఆధ్వర్యంలో కల్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీచేశారు. కార్యక్రమంలో పర్సా శ్రీనివాసరావు, లక్ష్మి, కాసుల నాటి సుందర రామయ్య, తదితరులు పాల్గొన్నారు.



భక్తిశ్రద్ధలతో లక్షబిళ్వార్చన

నేలకొండపల్లి,నవంబరు29(ఆంధ్రజ్యోతి): నేలకొండపల్లిలోని అతి పురాతనమైన ఉత్తరేశ్వరస్వామి దేవాలయంలో మాసశివరాత్రిని పురస్కరించుకుని శుక్రవారం లక్షపత్రి పూజను వైభవంగా నిర్వహించారు. బ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో కొన్నిసంవత్సరాలుగా లక్షబిళ్వార్చన నిర్వహించటం ఆనవాయితీగా వస్తున్నది. శుక్రవారంరాత్రి వరకు పూజ నిర్వహించి, రాత్రి సామూహిక భోజనాలు చేస్తారు.

రామలింగేశ్వరుడికి మేయర్ పూజలు

ఖమ్మంసంక్షేమవిభాగం, నవంబరు29(ఆంధ్రజ్యోతి): అఖిలవిశ్వ గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో శుక్రవారం పాండురంగాపురంలో రామలింగేశ్వర ఆలయంలో గాయత్రీ మహాయజ్ఞం నిర్వహించారు. మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. యజ్ఞపూజలు చేశారు. కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



రేపటినుంచి ఖమ్మం పట్టణ

ప్రజాపాలన విజయోత్సవాలు

ఖమ్మంసంక్షేమవిభాగం,నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆదివారం నుంచి వచ్చేనెల 9 వరకు ఖమ్మం పట్టణ ప్రజాపాలన విజయోత్సవాలు చేపటనున్నారు. ఈ మేరకు కమిషనర్ అభిషేక్ ఆగస్త్య శుక్రవారం యాక్షన్ ప్లాన్ ప్రకటించారు. ఖమ్మం నగరంలోని 60 డివిజన్లలో పారిశుధ్య, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక, ఇతర విభాగాల సమన్వయంతో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షణ చేపట్టనున్నారు. ఇందుకోసం డివిజన్ స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించారు. ప్రతీ డివిజన్‌లో గార్బేజీ పాయింట్లు గుర్తించి వాటిని పరిశుభ్రం చేసి మొక్కలు నాటించటం..అవసరమైన ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లించి తిరిగి ఆయా ప్రాంతాల్లో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవటం.. రోడ్ల పక్కన భవన వ్యర్థాలు,డ్రైయినేజీ వ్యర్థాలను గుర్తించి యంత్రాల ద్వారా శుభ్రం చేయించటం చేయనున్నారు. అంతేకా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా అపరిశుభ్రత స్పాట్‌లు గుర్తించి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టటం, డివైడర్లుక్లీనింగ్, కాల్వలు, మోరిలు శుభ్రం చేయటం. కమర్షియల్ ప్రాంతాల్లో డ్రైయినేజీ వ్యర్థాలను తొలగించటం చేయనున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాసరచన పోటీలు

ఖమ్మంరూరల్,నవంబరు29(ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్నిప్రభుత్వం పాఠశాలల్లోని విద్యార్థులకు రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలస్థాయి వ్యాసరచన పోటీలు మండల విద్యావనరుల కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. భారత రాజ్యాంగంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎంపీడీఓ కుమార్ బహుమతులు ప్రదానం చేశారు.

చెరుకు ధర పెంచాలి

తెలంగాణ చెరుకు రైతు సంఘం

నేలకొండపల్లి, నవంబరు29(ఆంధ్రజ్యోతి) చెరుకు ధర,రాయితీలు, ప్రోత్సాహకాలు పెంచాలని తెలంగాణా చెరుకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మధుకాన్ జీఎం యార్లగడ్డ కోటయ్యకు అందించారు. వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా చెరుకు పంట దిగుబడి తగ్గిపోయిందన్నారు. రైతులు చెరుకును ఫ్యాక్టరీకి తోలిన 14రోజుల్లోనే బిల్లులివ్వాలన్నారు. 30టన్నులకే పర్మిట్ అనే నిబంధనను ఎత్తివేయాలన్నారు. పెట్టుబడులు బాగా పెరిగిపోవటంతో రైతుకు ఫ్యాక్టరీలు చెల్లిస్తున్న ధరలు గిట్టుబాటు గావటం లేదని, ధరను పెంచాలని డిమాండ్ చేశారు. మధుకాన్ యాజమాన్యం ఇప్పటికే కొన్ని ప్రోత్సాహకాలు ప్రకటించిందని, అవి సరిపోవని, మరిన్ని ప్రకటించాలని రాంబాబు కోరారు. కార్యక్రమంలో రచ్చా నర్సింహారావు, వాసిరెడ్డి ప్రసాద్, తోటకూరి రాజశేఖర్, యలమద్ది లెనిన్ పాల్గొన్నారు.


జీఎంకు వినతి పత్రం ఇస్తున్న చెరుకు రైతుసంఘం నాయకులు

మార్కెట్ అభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దాం

చైర్మన్ సీతారాములు

నేలకొండపల్లి, నవంబరు29(ఆంధ్రజ్యోతి): రైతులకు నిజాయితీగా సేవ చేస్తూ, మార్కెట్ అభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దామని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు పాలకవర్గాన్ని కోరారు. శుక్రవారం జరిగిన పాలకవర్గ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. ధాన్యం, పత్తి కొనుగోళ్లలో ఎటువంటి అవకతవకలు జరగకుండా పాలకవర్గసభ్యులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తుండాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని మార్కెట్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో కార్యదర్శి నాగేశ్వరి, ఉపాధ్యక్షుడు కొండపర్తి నరేష్,ఎంపీడీఓ ఎర్రయ్య, ఏడీఏ భూక్యా సరిత, ఏఓ రాధ, డైరెక్టర్లు చిట్టూరి అచ్చయ్య పాల్గొన్నారు.


పాలకవర్గ సమావేశంలో మాట్లాడుతున్న సీతారాములు

'ఇందిరా మహిళాశక్తి'తో ఆర్థికాభివృద్ధి

అదనపు కలెక్టర్ శ్రీజ

కామేపల్లి, నవంబరు29 (ఆంధ్రజ్యోతి): ఇందిరా మహిళా శక్తి పథకం తోనే మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.శ్రీజ అన్నారు. శుక్రవారం కామేపల్లి మండల పరిధిలోని ముచ్చర్ల, కొత్తలింగాల గ్రామాల్లో పర్యటించారు. ఇందిరా మహిళాశక్తి పథకంతో ఏర్పాటు చేసిన నూడుల్స్, పౌల్ట్రీ, పండ్లకు సంబంధించిన యునిట్లను పరిశీలించారు. వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరా మహిళాశక్తి కార్యక్రమం కింద గ్రామాల్లో ఏర్పాటు చేసిన వ్యాపార యూనిట్లు లాభసాటిగా నడిచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని శ్రీజ సూచించారు. మహిళలు తయారు చేసే నుడిల్స్ పౌల్ట్రీ మొదలగు అంశాలకు మంచి మార్కెట్ ఉండే విధంగా అధికారులు చూడాలన్నారు.


కొత్తలింగాలలో పండ్ల దుకాణాలు పరిశీలిస్తున్న శ్రీజ

ఘనంగా విశ్వబ్రాహ్మణ వనసమారాధన

ఖమ్మంచర్చికాంపౌండ్, నవంబరు29(ఆంధ్రజ్యోతి): తెలంగాణ విశ్వబ్రాహ్మణసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వనసమారాధన నిర్వహించారు. 60వ డివిజన్ రామన్నపేట మామిడితోటలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చుల పద్మాచారి నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి వ్రతంతో ప్రారంభించారు. ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కార్యాలయ ఇన్‌చార్జ్ దయాకర్‌రెడ్డి హాజరయ్యారు. ప్రత్యేక పూజలు నిర్వహించి విశ్వబ్రాహ్మణ సోదరులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనసమారాధన మహోత్సవం బాధ్యులు బచ్చుల పద్మాచారి, కేసోజు వీరాచారి, కొత్తూరు రామాచారి, చన్నోజు పుల్లయ్య, మండలోజు వాసుదేవాచారి, దించినాల రామాచారి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బచ్చుల పద్మాచారి

వన సమారాధనలో స్మార్ట్‌కిడ్జ్ విద్యార్థులు

ఖమ్మంటౌన్, నవంబరు29 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం పురస్కరించుకొని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాల విద్యార్థులు వనసమారాధనలో సందడి చేశారు. నగరంలోని చెరుకూరి వారి మామిడితోటలో శుక్రవారం పాఠశాల ఆధ్వర్యంలో వనసమారాధన నిర్వహించారు. పిల్లలంతా ఉల్లాసంగా గడిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాల సిబ్బంది పర్యవేక్షణలో పలు ఆటలు ఆడారు. ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ విద్యార్థులకు వనసమారాధన విశిష్టత తెలిపేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. దీని ద్వారా పిల్లల్లో విజ్ఞానం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్‌కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, డైరెక్టర్ చింతనిప్పు సుకన్య పాల్గొన్నారు.


వన సమారాధనలో ఆటలాడుతున్న స్మార్ట్‌కిడ్జ్ విద్యార్థులు



ఆంధ్రజ్యోతి
● మధిర, ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని, ముదిగొండ
● వైరా, కొణిజర్ల, కారేపల్లి, ఏన్కూరు , జూలూరుపాడు
● సత్తుపల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూరు, పెనుబల్లి
6
ZONE
శనివారం 30 నవంబరు 2024
వైరా-మధిర
సత్తుపల్లి
WYRA, MADHIRA, SATHUPALLY

కుటుంబ సర్వే డేటా ఎంట్రీ 90 శాతం పూర్తి: ఆర్డీవో

కల్లూరు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర కుంటుంబ సర్వే) కార్యక్రమం ఎట్టకేలకు పూర్తి కానున్నది. దీంతో ఐదు రోజుల నుంచి కల్లూరు డివిజన్ పరిధిలో గల మండల కేంద్రాల్లో చేపట్టిన డేటా ఎంట్రీ కార్యక్రమం శుక్రవారం నాటికి 90 శాతం పూర్తి చేసినట్లు కల్లూరు ఆర్డీఓ రాజేంద్రగౌడ్ విలేకరులకు తెలిపారు. కల్లూరు డివిజన్ పరిధిలో మొత్తం 1,06668 కుటుంబాలు సర్వే చేయగా ఇప్పటి వరకు 94,822 కుటుంబబాలకు సంబంధించి డేటా ఎంట్రీ చేశామన్నారు. మిగిలిన సర్వే చేసిన 11, 845 కుటుంబాలకు త్వరలో డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేస్తామని ఆర్డీవో తెలిపారు.

భూ నిర్వాసితులకు నష్టపరిహారం పెంచాలి

కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు ఎమ్మెల్యే రాగమయి వినతి



కలెక్టర్‌కు సమస్యలు వివరిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కిష్టారం గ్రామ సింగరేణి భూ నిర్వాసితులకు నష్ట పరిహారం పెంచాలని కలెక్టర్ ముజామిల్ ఖాన్‌ను కలిసి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆయన్ను కలిసిన పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. సింగరేణి భూనిర్వాసితులైన రేజర్ల రైతులకు కొందరికి నష్టపరిహారం పెండింగ్‌లో ఉందని, యాతాలకుంటలోని సీతారామ ప్రాజెక్టు భూనిర్వాసితులకు రూ.5కోట్ల నష్టపరిహారం పెండింగ్ నిధులు వెంటనే మంజూరు చేయడంతో సింగరేణి ప్రభావిత ప్రాంతాలలో ప్రజా సమస్యలపై పలు విజ్ఞాపనలు చేశారు. రైతు సమస్యలతో పాటు కల్లూరు, సత్తుపల్లి ఖబరస్థాన్ సమస్యలపై శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

బుగ్గపాడు మెగా ఫుడ్‌పార్క్ సందర్శన

బుగ్గపాడులోని మెగా ఫుడ్‌పార్క్‌ను ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి ఆకస్మికంగా సందర్శించారు. పార్క్‌లోని పరిశ్రమలపై ఫుడ్‌పార్క్ జోనల్ మేనేజర్ మహేశ్వర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫుడ్‌పార్క్‌లో పలు పరిశ్రమలను త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు.

విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలంబాట

మధిర రూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మధిర రూరల్ సెక్షన్ విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో మధిర మండలం సిద్ధినేనిగూడెం గ్రామంలో శుక్రవారం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. రూరల్ సెక్షన్ ఏఈ ఎస్.మైథిలి మాట్లాడుతూ రైతులు విద్యుత్ వినియోగించే సమయంలో ప్రమాదాల భారీనపడకుండా అలాగే మోటర్లకు తప్పనిసరిగా కెపాసిటర్లు అమర్చుకోవాలని, వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లకు కాలపరిమితి పెరిగేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎల్‌ఐ పర్శి సత్యనారాయణ, ఏఎల్‌ఎంలు బాబూసాహెబ్, నాగరాజు, కృష్ణ, రైతులు సూరంశెట్టి నాగభూషణం పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్ పంపిణీ



నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

వైరా, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం మునిసిపాలిటీ పరిధిలోని 14వ వార్డు ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. మిట్టపల్లి వెంకటరమణ, మధులతల పెళ్లిరోజును పురస్కరించుకొని విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి నోట్‌బుక్స్ అందజేశారు. 14వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ డి.కోటయ్య, లయన్స్‌క్లబ్ నిర్వాహకులు సీహెచ్.వెంకటేశ్వరరావు, సీహెచ్.నాగేశ్వరరావు,వై.బుచ్చిరామారావు, మరికంటి రాంగోపాల్, వై.రాజారావు, రమేష్, హెడ్ మాస్టర్ పార్వతీ, టీచర్ సుష్మా పాల్గొన్నారు.

సొసైటీ ద్వారా కొత్త రుణాల పంపిణీ

కొణిజర్ల, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కొణిజర్ల సహకార సంఘం పరిధిలోని 46 మంది రైతులకు రూ. 29.40 లక్షల కొత్తరుణాలను సొసైటీ ఛైర్మన్ చెరుకుమల్లి సత్యనారాయణ, వైస్‌ఛైర్మన్ నెల్లూరు రమేష్ శుక్రవారం పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ రుణాలు తీసుకున్న రైతులు వ్యవసాయ ఖర్చులకు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు రాంపుడి సత్యనాగేంద్ర, సంక్రాంతి నర్సయ్య, మేనేజర్ అనూష, సూపర్‌వైజర్ అలేఖ్య సొసైటీ సెక్రటరీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ నారాయణ విద్యార్థుల విహారయాత్ర



సత్తుపల్లిరూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): సత్తుపల్లి పట్టణంలోని శ్రీ నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు శుక్రవారం విహారయాత్రకు బయల్దేరి వెళ్లి ఆహ్లాద వాతావరణంలో సేద తీరి క్షేమంగా తిరిగి వచ్చినట్లు ఛైర్మన్ ఎన్‌సీహెచ్.రామకృష్ణమాచార్య తెలిపారు. భద్రాద్రి జిల్లా బూర్గంపాడు సమీపంలోని పాములేరు వాగు వద్దకు విహారయాత్రకు వెళ్లామన్నారు. విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ వనమారెడ్డి మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాజాకృష్ణ, కృష్ణారెడ్డి, నవకుమార్, నాగరాజు, మోహనరావు పాల్గొన్నారు.

అసంపూర్తిగా హైలెవల్ వంతెన

- 2017లో శంకుస్థాపన
- నాలుగేళ్లుగా నిల్చిపోయిన అప్రోచ్ రోడ్ల పనులు
- అడ్డంకిగా భూసేకరణ
- మంత్రులు పట్టించుకోవాలని ప్రజల విజ్ఞప్తి

మధిర రూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మధిర మండలం ఇల్లూరు-ఖమ్మంపాడు గ్రామాల మధ్య వైరా ఏటిపై నిర్మించిన హైలెవల్ వంతెన నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోయింది. వంతెన కానాలు పూర్తయినప్పటికీ అప్రోచ్‌రోడ్డు పనులు నాలుగేళ్లుగా నిల్చిపోయాయి. 2017లో అప్పటి రోడ్లు భవనాలశాఖ మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు ఇల్లూరు వద్ద హైలెవల్ వంతెన నిర్మాణానికి రూ.15కోట్లు మంజూరు చేయించి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసి ఏడు సంవత్సరాలవుతున్నా పనులు నేటికీ పూర్తికాలేదు. హైలెవల్ వంతెనతో పాటు వైరా నది ఏటిలో చెక్‌డ్యాం పనులను కూడా ప్రారంభించారు. ఆ చెక్‌డ్యాం పనులు కూడా 60శాతం మాత్రమే పూర్తయ్యాయి. హైలెవల్ వంతెనకు కానాలను నిర్మించి వదిలేశారు. అప్రోచ్ రోడ్డును మాత్రం ప్రారంభించలేదు.



అప్రోచ్ రోడ్డు నిర్మించాల్సిన ప్రదేశం ఇదే

అడ్డంకిగా భూసేకరణ..

అప్రోచ్ రోడ్లు వేసేందుకు రైతుల పొలాల్లో నుంచి భూమిని ప్రభుత్వం కొనుగోలు చేయాల్సి ఉంది. అయితే అప్రోచ్‌రోడ్లు వేయాలంటే ఇల్లూరు, ఖమ్మంపాడు గ్రామాలకు చెందిన పలువురు రైతుల పొలాల గుండా వేయాలి. అయితే నాలుగేళ్ల క్రితం అధికారులు రోడ్లు వేసేందుకు మార్కింగ్ చేసి భూములు కోల్పోయే రైతులకు ఎకరాకు రూ.12లక్షలు ఇచ్చేలా నిర్ణయించారు. ప్రభుత్వ మార్కెట్ విలువ ఎకరాకు అప్పుడు రూ.రెండులక్షలు మాత్రమే ఉంది. కానీ ఆతర్వాత మార్కెట్ విలువ రూ.నాలుగులక్షలకుపైగా ఉండటంతో ప్రస్తుతం తమకు ఎకరాకు రూ.24లక్షల రేటు చెల్లించి అప్రోచ్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రెండు గ్రామాల ప్రజలు వంతెన నిర్మాణం పూర్తిచేసి అప్రోచ్‌రోడ్లు వేయాలని పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అయినా ప్రయోజనం లేకుండాపోయింది.

వంతెన పూర్తి అయితే మెరుగుపడనున్న రవాణా సౌకర్యం

ఇల్లూరు-ఖమ్మంపాడు గ్రామాల మధ్య హైలెవల్ వంతెన, అప్రోచ్ రోడ్ల పనులు పూర్తయి ప్రారంభిస్తే ఆంధ్రా-తెలంగాణ రాష్ట్రాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది. ఎర్రుపాలెం మండలం మీనవోలు నుంచి దెందుకూరు, ఖమ్మంపాడు మీదుగా ఇల్లూరు గుండా ఆంధ్రాలోని నందిగామ మండలంలోని పలు గ్రామాలకు చేరుకోవడానికి, నందిగామ-విజయవాడ జాతీయ రహదారి చేరుకోవడానికి ఈ రహదారి బాగా ఉపయోగపడుతుంది. దీని నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందోనని రెండు రాష్ట్రాల ప్రజలు ఎదురుచూస్తున్నారు.



వైరా ఏటిపై అసంపూర్తిగా ఉన్న వంతెన

చెక్‌డ్యాం పనులు పూర్తయితే రైతులకు మేలు

వంతెన నిర్మాణ పనులు ప్రారంభించినప్పుడే ఈ వంతెన కానాల కింద ఏటిలో చెక్‌డ్యాం పనులు ప్రారంభించారు. ఈ చెక్‌డ్యాం పనులు పూర్తయితే ఇల్లూరు, ఖమ్మంపాడు గ్రామాలకు చెందిన రైతుల పొలాలకు పుష్కలంగా నీరందడంతోపాటు తాగు, సాగునీటి పథకాలకు నీరు పుష్కలంగా అందుతుంది. 60శాతం మేర పనులు చేశారు అయితే ఈ ఖరీఫ్‌లో వచ్చిన భారీ వర్షాలకు చెక్‌డ్యాం గోడ వద్ద ఇసుక మేటలు వేయడంతో పూడిపోయింది.

మంత్రులు స్పందించి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి..

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వంతెన నిర్మాణ పనుల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్ల కింద పొలాలు కోల్పోతున్న రైతులకు న్యాయం చేసి రోడ్ల పనులు ప్రారంభించాలని, రెండు రాష్ట్రాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వంతెన పనులు మూలనపడ్డాయి
మెట్లెల ప్రసాద్, రైతు, ఇల్లూరు



ఏడు సంవత్సరాల క్రితం హైలెవల్ వంతెన పనులకు శంకుస్థాపన చేశారు. పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఏళ్లు గడుస్తున్నా పూర్తికావడం లేదు. దీని నిర్మాణం పూర్తి చేస్తే రెండు రాష్ట్రాల్లోని పలు మండలాల ప్రజలకు ఎంతో ఉపయోగం. ప్రజాప్రతినిధులు స్పందించాలి.

పొలాలు పోయే రైతులకు న్యాయం చేయాలి
దుగ్గినేని వెంకట్రామయ్య, రైతు, ఇల్లూరు



వంతెన నిర్మాణ అప్రోచ్ రోడ్ల కింద పొలాలు కోల్పోయే రైతులకు న్యాయమైన రేటు ప్రభుత్వం అందించాలి. ఈ విషయాన్ని ఇప్పటికే అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. నా పొలం 77సెంట్లు పోతుంది. న్యాయమైన రేటు ఇచ్చి అప్రోచ్ రోడ్లు నిర్మించి హైలెవల్ వంతెనను వినియోగంలోకి తీసుకురావాలి.

స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ ప్రారంభం

మధిర రూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మధిర మండలం నక్కలగరుబు(బుచ్చిరెడ్డిపాలెం) గ్రామంలో ఐకేపీ మహిళల ఆధ్వర్యంలో శుక్రవారం ఇసుక రీచ్‌ను ప్రారంభించారు. వైరా నది ఏట్లో ఈ ఇసుక రీచ్‌ను మైనింగ్ ఏడీ రావూరి సాయినాథ్, తహసీల్దార్ రాంబాబు ప్రారంభించారు. ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన వారు కూపన్లు తీసుకొని నిబంధనల ప్రకారం రీచ్ నుంచి ఇసుకను తోలుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం రాంబాబు, డ్వాక్రా గ్రూపు మహిళలు పాల్గొన్నారు.

ఎస్ఐగా బాధ్యతల స్వీకరణ



ఎస్ఐను అభినందిస్తున్న సీఐ

సత్తుపల్లి రూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): సత్తుపల్లి ఎస్ఐగా టీ.కవిత శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె సీసీఆర్‌బీ నుంచి నుంచి బదిలీపై సత్తుపల్లికి వచ్చారు. కల్లూరు ఏసీపీ ఏ.రఘు, పట్టణ సీఐ టీ.కిరణ్‌లను మర్యాదపూర్వకంగా ఆమె కలిశారు. కాగా ఇన్నిరోజుల పాటు సత్తుపల్లి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజు బుధవారం కల్లూరు ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన విషయం పాఠకులకు విదితమే.

బాలికలకు పౌర రక్షణ తరగతులు ప్రారంభం

తల్లాడ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): తల్లాడ మండలం పినపాక జడ్పీఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలికల పౌర రక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. కరాటే బ్లాక్ బెల్ట్ గ్రహీత ఎం.బాబు బాలికలకు పౌర రక్షణలో శిక్షణను ప్రారంభించారు. శిక్షణ తరగతులు మూడునెలలపాటు జరుగుతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.నర్సింహారావు తెలిపారు.

నేడు వైరాలో విద్యుత్ సరఫరా నిలిపివేత

వైరా, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): వైరా విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని టౌన్-1 ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా శనివారం మధిర రోడ్డు పరిసర ప్రాంతాల్లో ఉదయం 9నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఏఈ పి.సుందర్‌కుమార్ తెలిపారు. గృహ, వాణిజ్య, రైతులు ఇతర వర్గాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని సూచించారు.

సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల నిరసన

ఏన్కూరు, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్ష అభియాన్ కింద పనిచేస్తున్న ఉద్యోగులు శుక్రవారం స్థానిక ఎంఈవో కార్యలయం ఎదుట నిరసన వ్యక్తంచేశారు. కనీస వేతన అమలుచేయాలని కొద్దిసేపు ఆందోలన చేశారు. రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా, ఆరోగ్య బీమా, మహిళలకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరుచేయాలని డిమాండ్ చేస్తూ సీఆర్పీ, ఎంఐఎస్, సీసీవో, ఐఈఆర్‌పీ, పీటీఐ, మెసెంజర్, కేజీబీవీ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలతో నిరసనవ తెలిపారు. మండల అధ్యక్షుడు కృష్ణప్రసాద్ మాట్లాడుతూ విద్యావ్యవస్థలో సీఆర్పీల పాత్ర ప్రధాన భూమికి ఉందని తెలిపారు.

నేడు వీడియో కాన్ఫరెన్స్

వేంసూరు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్‌లో జరిగే రైతు సదస్సుకు సంబంధించి వీడియో కాన్ఫరెన్స్‌ను శనివారం వేంసూరు రైతువేదికలో నిర్వహించనున్నట్లు ఏవో రామ్మోహన్‌రావు తెలిపారు. మండలంలోని రైతులందరూ సకాలంలో హాజరై ఈ వీడియోకాన్ఫరెన్స్‌ను వీక్షించాలని ఏవో కోరారు.

ఐఆర్ ఉత్తర్వుల పట్ల హర్షం

వైరా, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మధ్యంతర భృతి(ఐఆర్) ఐదుశాతం చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటం పట్ల గృహనిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొగ్గుల వెంకట్రామిరెడ్డి శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఉన్నతాధికారులకు, ఉద్యోగసంఘాల రాష్ట్ర నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

కల్లూరు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) కల్లూరులో ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందిన మోదుగు బైసన్ కుటుంబానికి శుక్రవారం తన మిత్రుడు సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ యాక్షన్ ఛైర్మన్ పి ఎనోష్‌కుమార్ రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు.

మిరప తోటలు పరిశీలించిన శాస్త్రవేత్తలు



రైతులకు సూచనలు ఇస్తున్న శాస్త్రవేత్తలు రవికుమార్, చైతన్య

కొణిజర్ల, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బస్వాపురం గ్రామ రైతులు సాగు చేసిన మిరపతోటలను శుక్రవారం శాస్త్రవేత్తలు పరిశీలించారు. వైరా కృషీ విజ్ఞానకేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ రవికుమార్, ఉద్యానవన శాస్త్రవేత్త చైతన్య తోటలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ మిరపతోటల్లో కొమ్మకుళ్లు తెగులు సోకినట్లు తెలిపారు. దాని నివారణకు రైతులు కొమ్మకుళ్ల తెగులు లక్షణాలను గమనించి వెంటనే రైతులు కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రాములుతో పాటు స్ట్రెప్టోసైక్లిన్ 1గ్రా పది లీటర్ల నీటికి పిచికారి చేయాలన్నారు. మిరపలో నల్లతామర పురుగులు నివారణలో భాగం గా నీలిరంగు జిగురు అట్టాలు ఎకరానికి 15 నుంచి 20 వరకు పెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో బాలాజీ, ఏఈవో సరిత, రైతులు పాల్గొన్నారు.

గురుకులంలో భోజనం పరిశీలన

బోనకల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): బోనకల్‌లోని సాంఘీక సంక్షేమ గురుకులంలో విద్యార్థులకు అందిస్తున్న బోజనాన్ని శుక్రవారం కాంగ్రెస్ యువనేత టీపీ నాయక్ పరిశీలించారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పిలుపు మేరకు తాను భోజన నాణ్యతను పరిశీలించానని తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణంలో మెరుగైన పౌష్టికాహారాన్ని అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

విద్యార్థులకు అందించే భోజనం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. గురుకులంలో నెలకొన్న సమస్యలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించాలి: ఎంపీడీవో


కొణిజర్ల, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పెద్దమునగాల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారిని రోజారాణి సందర్శించి విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని తయారు చేసి పెట్టాలని సూచించారు. అనంతరం పేరెంట్స్ మీటింగ్‌లో పాల్గొని తల్లిదండ్రులకు, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పొరపాట్లు లేకుండా సర్వే వివరాలు నమోదు చేయాలి

ముదిగొండ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలను నమోదు చేయాలని తహసీల్దార్ సునీత ఎల్జిబెత్ డేటా ఎంట్రీ ఆపరేటర్లకు సూచించారు. శుక్రవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఆన్‌లైన్ నమోదు కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ముదిగొండ మండల వ్యాప్తంగా 25 గ్రామపంచాయతీల్లో 21730కుటుంబాలు నూరుశాతం సర్వే పూర్తయినట్లు ఆమె తెలిపారు.

సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించేందుకు 40మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రసన్నకుమార్, ఎంపీవో వాల్మీకి కిషోర్ పాల్గొన్నారు.

విద్యార్థుల అల్పాహారానికి 'బత్తినేని ట్రస్టు' చేయూత



నగదును వితరణగా అందజేస్తున్న దాత నాగప్రసాదరావు

బోనకల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆళ్లపాడు ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు గానూ బత్తినేని చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ బత్తినేని నాగ ప్రసాదరావు, నీరజ దంపతులు రూ. 20వేల నగదును వితరణగా అందజేశారు. ఎంపీడీవో ఆర్. రమాదేవి మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువుకు దాతల ప్రోత్సాహకం ఎంతగానో అవసరమన్నారు. సమాజాన్ని సమూలంగా మార్చగల ఆయుధం విద్య మాత్రమేనని తెలిపారు. దాత నాగప్రసాద్ మాట్లాడుతూ చదువుల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు తమ సహకరం ఎప్పటికి ఉంటుందన్నారు.

తమ ట్రస్టు ద్వార ప్రకృతి వైపరీత్యాలు, నిస్సహాయులు, పేద విద్యార్థులకు పలు సేవా కార్యక్రమాలను అందించామని తెలిపారు. అనంతరం వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శాస్త్రీ, హెచ్‌ఎం శ్రీదేవి, మరీదు బరకయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

టాలెంట్ టెస్టులు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచుతాయి

- మండల విద్యాశాఖ అధికారులు
- పాఠశాలల్లో గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహణ
- విజేతలకు ప్రశంసాపత్రాల అందజేత



కొణిజర్లలో గణితం టాలెంట్ టెస్ట్ రాస్తున్న విద్యార్థులు

బోనకల్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): టాలెంటు టెస్టులు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచుతాయని ఎంఈవో దామాల పుల్లయ్య తెలిపారు. బోనకల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి గణిత టాలెంట్ టెస్టును ఆయన పరిశీలించారు. మండల స్థాయిలో బోనకల్, చిరునోముల పాఠశాలల విద్యార్థులు వై. సాయి జశ్వంత్, జశ్వంత్‌లు, గురుకుల పాఠశాలల విభాగంలో తేజ ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం గోపిచంద్, టాలెంట్ టెస్టు కన్వీనర్ జి. ఝాన్సి, కొమ్ము శ్రీనివాసరావు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

●వైరా (ఆంధ్రజ్యోతి): వైరాలో శుక్రవారం గణిత టాలెంట్ టెస్టు నిర్వహించారు. మండలంలోని పది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ గణిత టాలెంట్‌టెస్టులో పాల్గొన్నారు. ఈ గణిత టెస్టు మండల నోడల్ ఆఫీసర్ మాధవరావు ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. ప్రతిభ కనపర్చిన విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో గణితం ఫోరం నిర్వాహకులు బి.బ్రహ్మం, కె.నర్సింహారావు, నాగేశ్వరరావు, విజయ్‌కుమార్, రామాంజనేయులు పాల్గొన్నారు.

●కారేపల్లి(ఆంధ్రజ్యోతి)ప్రభుత్వం పాఠశాలల్లో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం గణితప్రతిభ పరీక్షను స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించారు.పేపర్లను ఎంఈవో డి.జయరాజు విడుదల చేశారు.

●కొణిజర్ల(ఆంధ్రజ్యోతి): కొణిజర్ల ఉన్నత పాఠశాలలో మండలస్థాయిలో మ్యాథమెటిక్స్ ఫోరం ఆధ్వర్యంలో గణిత ప్రతిభా పరీక్షను నిర్వహించారు. విజేతలకు సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం మండల కన్వీనర్ ఎస్‌కే ఖాదర్, కొణిజర్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

●పెనుబల్లి (ఆంధ్రజ్యోతి): తెలంగాణ మ్యాథ్స్ ఫోరం మండల టాలెంట్‌టెస్టును శుక్రవారం వీఎంబంజర్ పాఠశాలలో నిర్వహించారు. ప్రశ్నాపత్రాలను ఎంఈవో సత్యనారాయణ విడుదల చేశారు. గణిత పరీక్షకు మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, గురుకులాలు, మోడల్ స్కూల్, ఆదర్శ పాఠశాలల్లో చదివే పదోతరగతి విద్యార్థులందరూ పాల్గొన్నారు. ఈ టాలెంట్‌టెస్టును మండల కన్వీనర్ వై.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాస్కర్, మహేష్, సైదారావు, మూర్తి, ఎస్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

●వేంసూరు, (ఆంధ్రజ్యోతి): గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని వేంసూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు గణిత టాలెంట్‌టెస్టు నిర్వహించారు. ప్రశ్నాపత్రాలను ప్రధానోపాధ్యాయుడు సీహెచ్. సుధాకర్‌రెడ్డి విడుదల చేశారు. అనంతరం విజేతలకు ప్రశంసాపత్రాలు పంపిణీ చేశారు.

●ఏన్కూరు(ఆంధ్రజ్యోతి): మండలస్థాయిలో పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం మ్యాథ్స్ టాలెంట్‌టెస్టు నిర్వహించారు. విజేతలకు ఎంఈవో రమేష్ బహుమతులు అందించారు ఈకార్యక్రమంలో ఏన్కూరు కాంప్లెక్స్ హెచ్‌ఎం సైదయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

●చింతకాని (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. విజేతలకు ఎంఈవో శ్రీనివాసరావు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శర్మ, రాష్ట్ర గణిత ఫోరం కౌన్సిలర్ హుస్సేన్, మండల టీఎమ్ఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహేష్, ప్రసాద్‌లు పాల్గొన్నారు.